




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం








: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 10+4 వెల: 6.50





# All India Open Category Top 1000 Ranks

- AIR 116 MANOHAR, HT.NO. 255010165
- AIR 118 T A CHAKRAVARTHY, HT. NO. 255006185
- AIR 132 POORNA SAI, HT. NO. 255012067
- AIR 133 MADHU KIRAN, HT. NO. 256040256
- AIR 156 NIKESH B, HT. NO. 251050161
- AIR 160 AADITYA PATIL, HT.NO. 251110809
- AIR 183 BHUPATHI NITHIN A, HT.NO. 256004172
- AIR 189 SAI BHARGAV, HT.NO. 256155059

JEE ADVANCED 2025 CELEBRATIONS @ SUCCESS MEET



- AIR 127 RAJIV ADITHYA SAI G, HT. NO. 256158180
- AIR 131 RUTHVIK MANI SAI, HT.NO. 256146447
- AIR 134 AYUSH SINGHAL, HT.NO. 257027115
- AIR 136 PRANAV TEJ, HT. NO. 256136165
- AIR 163 SUDARSHAN K R, HT. NO. 251050351
- AIR 165 A AJAY TRIPATHI, HT. NO. 251110422
- AIR 191 G SASANKA MOULI, HT. NO. 256145428
- AIR 193 KRISHNA H, HT. NO. 256055245
- AIR 201 K RAMGOPAL SRIKAR, HT.NO. 251044140
- AIR 203 GOPALA KRISHNA, HT. NO. 256135208
- AIR 205 DIVYANSH AGRAWAL, HT. NO. 251047151
- AIR 211 JASWANTH REDDY, HT. NO. 256058057
- AIR 215 RATAN S BHAGAVATI, HT. NO. 251051176
- AIR 218 ANISHA DASH, HT. NO. 251044083
- AIR 219 MOKSH CHINTAN B, HT. NO. 251023251
- AIR 230 ADARSH KUMAR S, HT. NO. 256169372
- AIR 232 NAGA DHARANEESH REDDY HT. NO.256165255
- AIR 238 SIVA SAI HARSHA, HT. NO. 256139168
- AIR 247 B V SIDDHARTHA, HT. NO. 256169222
- AIR 249 DIVYANSH AGARWAL, HT. NO. 252068293
- AIR 255 SAI SUMEDH M, HT. NO. 251052126
- AIR 266 ANSHUL BANSAL, HT. NO. 257016495
- AIR 270 PRATHAM ARORA, HT. NO. 257026299
- AIR 278 SATHWIK, HT. NO. 255006335
- AIR 279 A SUBRAMANYAM, HT. NO. 255013068
- AIR 280 SNEHIL JHA, HT. NO. 257022011
- AIR 306 YOGGEISH REDDI, HT. NO. 256137127
- AIR 308 TEJA YESWANTH, HT. NO. 256060161
- AIR 309 SASWAT SAIPRASAD K, HT. NO.251056044
- AIR 313 KUSH AGGARWAL, HT. NO. 257021047
- AIR 315 S MAHIDHAR REDDY, HT. NO. 256152067
- AIR 318 PRANEETH REDDY, HT. NO. 256140105
- AIR 320 G VENKATA TEJESH, HT. NO. 256150027
- AIR 322 SUDARSHAN R P, HT. NO. 256100034
- AIR 324 P RAVISANKAR, HT. NO. 251049210
- AIR 329 TAMINZHINIAN S, HT. NO. 256099067
- AIR 330 T SEWANG N, HT. NO. 251043088
- AIR 332 POORVAJ, HT. NO. 256039078
- AIR 341 SHRAYOM BANIK, HT. NO. 251111060
- AIR 345 MANIDEEP D, HT. NO. 256051188
- AIR 357 SAKET, HT. NO. 256169139
- AIR 367 SAI MAHANTH P, HT. NO. 256145139
- AIR 369 M PARTHASARATHY, HT. NO.251059031
- AIR 376 PUSHTI MITTAL, HT. NO. 257022039
- AIR 384 RITESH, HT. NO.256148344
- AIR 387 GOUTHAM, HT. NO. 256167417
- AIR 389 NISHKA KANSAL, HT. NO. 251046059
- AIR 399 KOTHA SHISHIR, HT. NO. 256137076
- AIR 400 SR KRISHNA, HT. NO. 256061301
- AIR 410 PRANEEL RAPOLU, HT. NO. 256147143
- AIR 415 ROCHAN REDDY, HT. NO.256145365
- AIR 419 KARTHEEK, HT. NO. 255013003
- AIR 420 SUHAS KASHYAP, HT. NO. 251115198
- AIR 422 AARYAN, HT. NO. 256131146
- AIR 442 VENKATA ARAVIND K, HT. NO. 255011114
- AIR 450 PRITHISH JIGNESH P, HT. NO. 251110622
- AIR 464 SHREYAS KRISHNAN, HT. NO. 251053141
- AIR 467 ADWAIT SHIVA, HT. NO. 256166287
- AIR 470 NAVINYA DEVANAND D, HT. NO. 251002020
- AIR 477 ARCHISMAN NANDY, HT. NO. 255064553
- AIR 479 RITHVIK, HT. NO. 256139128
- AIR 482 PRATEET NARAYAN R, HT. NO. 257017152
- AIR 501 PALEM KAVISH, HT. NO. 256165056
- AIR 504 SHOUNAK DAS, HT. NO. 251050404
- AIR 509 KAVIN PARTHIBAN, HT. NO.251050342
- AIR 513 SAI RAGHAVA K, HT. NO. 256136101
- AIR 514 SATHWIK, HT. NO. 256162304
- AIR 521 SIDDHARTH D, HT. NO. 251060027
- AIR 535 NITHIN REDDY, HT. NO. 256167428
- AIR 544 AJAY REDDY, HT. NO. 256170418
- AIR 546 ADITYA TAGGAR, HT. NO.257017069
- AIR 551 DASARI MAHITH, HT. NO. 255005108
- AIR 557 GOWTHAM VIJAY K, HT. NO. 255006261
- AIR 573 ADITYA ANANT, HT. NO. 252018273
- AIR 575 SAKETH VEMPATI, HT. NO. 251113160
- AIR 582 JATHIN REDDY P, HT. NO. 251054061
- AIR 589 KRISHIV MISHRA, HT. NO. 252010138
- AIR 598 DURGA SUHAS, HT. NO. 256057230
- AIR 617 ESWAR TANUJ, HT. NO. 255005261
- AIR 618 SASHANK M, HT. NO. 256050149
- AIR 629 HASINI, HT. NO. 256165511
- AIR 635 SRI HARSHA V, HT. NO. 255013046
- AIR 638 S SHASHIDHARA, HT. NO. 256168152
- AIR 644 SAI KRISHNA, HT. NO. 256053013
- AIR 648 H CHANDRA, HT. NO. 256051573
- AIR 660 CHARAN TEJA, HT. NO. 256160240
- AIR 672 T VENKATA VISHNU S, HT. NO. 255007486
- AIR 673 ASISH REDDY, HT. NO. 256129042
- AIR 674 PRADISH GANDHI S, HT. NO. 256096421
- AIR 683 MANAN SHARMA, HT. NO. 252015106
- AIR 689 NOEL DOMINIC B, HT. NO. 251042315
- AIR 694 VIVAAN JAIN, HT. NO. 251050430
- AIR 698 A V K ARUN BALAJI, HT. NO. 251047225
- AIR 700 SAI SAHITHI, HT. NO. 256132131
- AIR 710 ABHISHEK VEKARIYA, HT. NO. 251022240
- AIR 729 SUMIT RAVINDRA G, HT. NO.251044297
- AIR 733 BINDU MADHAVI, HT. NO. 256054172
- AIR 736 MUMUKESH P P, HT. NO. 251014058
- AIR 737 SAI RITHIK, HT. NO. 256130064
- AIR 741 LAKSHYA, HT. NO. 255012068
- AIR 745 HARSHITH KUMAR D, HT. NO. 256035018
- AIR 748 SHIVAM GARG, HT.NO. 252013199
- AIR 756 AKSHIT ARORA, HT. NO. 257026520
- AIR 763 CHARAN TEJASWI N, HT. NO. 255007010
- AIR 771 P CHARITHARTH, HT. NO. 256167086
- AIR 772 PRATHAM ALPESH P, HT. NO. 251042477
- AIR 777 YASHVARDHAN H P, HT. NO. 256095686
- AIR 779 CLIANTA NAGI REDDY, HT. NO. 251110744
- AIR 781 ACHINTYA PANDEY, HT. NO. 255004195
- AIR 785 B. MEGHA SHYAM, HT. NO. 256125032
- AIR 786 AKSHAT JAIN, HT.NO. 251042308
- AIR 788 SRI KARTHIK, HT. NO. 256133102
- AIR 789 MITHUL R, HT. NO. 256095485
- AIR 791 ABHINAV KSHITIJ, HT. NO. 255055252
- AIR 794 LAKSHMI NIVAS, HT. NO. 255003154
- AIR 805 T V R LAKSHMI, HT. NO. 256168231
- AIR 807 P PRASANTH KARTHIK, HT.NO. 255006480
- AIR 809 S BADARINARAYAN, HT. NO. 251053091
- AIR 810 SUHAS, HT. NO. 255004148
- AIR 816 VAKHIN S, HT. NO. 251055102
- AIR 841 TUSHAR DHINGRA, HT. NO. 257020482
- AIR 846 MADHU SRUJAN S, HT. NO. 256154045
- AIR 850 ABHINAV, HT. NO. 256150122
- AIR 856 SHLOK PATEL, HT. NO. 251034013
- AIR 860 NARAYANA ABHIRAM, HT. NO. 256157111
- AIR 861 PRATYUSH P, HT. NO. 251111271
- AIR 866 NAISHAA PRATUL G, HT. NO. 251110643
- AIR 888 GHANAPURAM S, HT. NO. 256150178
- AIR 889 JEEVAN KUMAR, HT. NO. 256032299
- AIR 906 YASVITAW, HT. NO. 256051399
- AIR 910 SHISHIR V SHETTY, HT. NO. 251048156
- AIR 928 ADIT BANSAL, HT. NO.252006303
- AIR 948 ANJANA A, HT. NO. 256058147
- AIR 949 ANSH BANSAL, HT. NO. 252100247
- AIR 981 SATHVIK N, HT. NO. 251045131
- AIR 984 MAHESWARA, HT. NO. 256057356
- AIR 989 NAVEEN SAI H, HT. NO. 256052096

...and many more

**JEE ADV. 2025 NARAYANA RANK ANALYSIS IN OPEN CATEGORY**

| < = 10 | < = 50 | < = 100 | < = 1000 |
|---|---|---|---|
| 5 RANKS | 23 RANKS | 43 RANKS | 200 RANKS |

ADMISSIONS ARE IN PROGRESS FOR ALL COURSES 2025-26

IIT-JEE/NEET LONG TERM
First Batch : 05-06-2025
Second Batch : 16-06-2025

TOTAL RANKS IN ALL CAT. **4311**

SRAMAYEVA JAYATHE
NARAYANA® EDUCATIONAL INSTITUTIONS

Toll Free: 1800 102 3344 #YourDreamsAreOurDreams www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

JEE ADVANCED 2025లో
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో
1000 లోపు
205 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే.

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 10+4 వెల: 6.50

Sri Chaitanya IIT-JEE
LONG-TERM 2026
ADMISSIONS OPEN
క్లాసులు
6 జూన్ 2025 నుండి ప్రారంభం

## JEE ADVANCED 2025 RESULTS

# శ్రీచైతన్య ప్రోగ్రాములు మరియు విద్యార్థుల నిరంతర సాధనతోనే నేటి IIT ర్యాంకుల ప్రభంజనం

**JEE ADVANCED 2025లో ఆలిండియా 1st ర్యాంక్ సాధించిన విద్యార్థి శ్రీచైతన్య విజయవాడ స్కూల్ విద్యార్థే.**
ఈ ఫలితాలతో స్కూల్ ఫౌండేషన్‌లో నైనా, ప్రోగ్రామ్స్‌లో నైనా శ్రీచైతన్యకు పోటీ లేదని మరోసారి రుజువైంది.



D G RUTVIK SAI | H.T. No: 256055278 (OBC)

### ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 50 లోపు 18 ర్యాంకులు


Rank 3
MAJID HUSAIN | HT NO: 251134112*


Rank 5
UJJWAL KESARI | HT NO: 252016104*


Rank 6
C AKSHAT KUMAR | HT NO: 254065055*


Rank 11
ARNAV NIGAM | HT NO: 251109039

| Rank | Name | HT No |
|---|---|---|
| 16 | DEVDUTTA MAJHI | 255053116* |
| 18 | D G RUTVIK SAI | 256055278 |
| 19 | VANGALA AJAY REDDY | 256131009 |
| 23 | AKSH GOGI | 252071075* |
| 26 | P H SAI SURYA KARTHIK | 256033006 |
| 27 | SARKAR SAMUDRA | 252071105* |
| 30 | OM PRAKASH BEHERA | 252021018* |
| 32 | S SAI RISHANTH REDDY | 256165327 |
| 34 | SAMYAK CHOUDHARY | 252048248* |
| 35 | BHAVESH JAYANTHI | 251043080 |
| 36 | ADVAY MAYANK | 252104113* |
| 37 | KARMANYA GUPTA | 252081477* |
| 42 | MD ANAS | 252046210* |
| 45 | RAMIT GOYAL | 257001113* |

### ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100 లోపు 29 ర్యాంకులు

| Rank | Name | HT No |
|---|---|---|
| 52 | MAULIK JAIN | 252079407* |
| 54 | GARV | 252056188* |
| 59 | LARISSA | 252079071* |
| 60 | ARYAN BALABADRULA | 256132077 |
| 63 | SAMYAJYOTI BISWAS | 255058456* |
| 64 | AARUSH ANAND | 251006176* |
| 72 | RUSHMITH BANDARI | 256168048 |
| 78 | KORIKANA RASAGNYA | 256057046 |
| 87 | LAKSHYA SHARMA | 252070079* |
| 91 | PRASAD RUCHI | 251113130* |
| 95 | KAVYA AGGARWAL | 252079121* |

### ఆలిండియా ఆల్ కేటగిరిలో 10 లోపు 8 ర్యాంకులు

| Rank | Name | HT No |
|---|---|---|
| 1 | D GNANA RUTVIK SAI | 256055278 ^ |
| 3 | MAJID HUSAIN | 251134112 * |
| 4 | P H S SURYA KARTHIK | 256033006 ^ |
| 5 | ARYAN BALABADRULA | 256132077 ^ |
| 5 | UJJWAL KESARI | 252016104 * |
| 6 | C AKSHAT KUMAR | 254065055 * |
| 7 | RUSHMITH BANDARI | 256168048 ^ |
| 8 | K RASAGNYA | 256057046 ^ |

ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు 29 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు 113 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000 లోపు 205 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరి 1000 లోపు 745 ర్యాంకులు

**4,212+** JEE ADVANCED - 2025 లో వివిధ కేటగిరిల్లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

SCAN QR CODE FOR WEBSITE

*T & C apply | # Gen-EWS | ^ OBC-NCL | *DLP | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / ATS

## IIT-JEE & NEET LONG-TERM 2026

FOR NEET ADMISSIONS CONTACT : 040 66 06 06 06

IIT-JEE LONG-TERM మొదటి బ్యాచ్ క్లాసులు ప్రారంభం: 6 జూన్ 2025

FEES CONCESSIONS

| ALL INDIA / STATE RANKS | JEE MAIN-2025 | JEE ADV-2025 | AP EAPCET-2025 | TS EAPCET-2025 |
|---|---|---|---|---|
| <=2500 | 100% | 100% | 80% | 80% |
| <=5000 | 100% | 100% | 60% | 60% |
| <=10000 | 75% | 75% | 30% | 30% |
| <=20000 | 50% | 50% | 20% | 20% |
| SC/ST/PW BEST RANKERS | 60% | 60% | | |

*Best of one is taken into Consideration *పై రాయితీలు పరిమిత కాలం వరకే

**VIJAYAWADA**
GUDAVALLI - RAMAN BHAVAN-01: 97040 65666
9701911666
GAYATHRI CAMPUS DAYS: 96763 98777, 91775 50944

**VISAKHAPATNAM**
ASILMETTA - RAMAN BHAVAN-2: 91772 06961, 91776 39378
PEDDIPALEM - RAMAN BHAVAN BOYS RESIDENTIAL: 97058 30168, 91775 32995
BOYAPALEM - RAMAN BHAVAN GIRLS RESIDENTIAL: 94940 12024, 91772 01369

**HYDERABAD**
NARSINGI - 91774 22235, 91777 36808 (BOYS)
MADHAPUR - AKSHARA LT - 89777 14781
KONDAPUR - GIRLS - 91770 46533, 91000 91871

**Know Your Place Among Crores of Students**
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...
India's largest scholarship amount
Get UPTO 100% SCHOLARSHIP*
- NASA Trips
- Gadgets
- Cash Prizes

SCORE 2025 FOR GRADES 7-12
INDIA'S LARGEST SCHOLARSHIP EXAM

For students of classes 3 to 11 (CBSE & STATE) రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
Sri Chaitanya Educational Institutions | Infinity Learn
Scan the QR code for Registration
Exam Dates
28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

శ్రీచైతన్య విద్యాసంస్థలు

వార్త

చాతుర్యం వల్ల కష్టాలను అధిగమించొచ్చు.
సోమరితనం కష్టాలను కొని తెస్తుంది.

-ఐ.జాన్సన్

# పొంచి ఉన్న క్షీర సంక్షోభం!


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. ఇది అది అని కాదు అన్ని కల్తీమయమైపోతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీఅవేవీ అడ్డుకోలేకపోతున్నాయి. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాలుగా మారుతున్నదని అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అధికశాతం కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహారభద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం శ్యాంపుల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని నిలదీసింది. ఈ దురాగాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికార గణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా ముప్పైశాతం లోటు ఉన్నట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాలా వంటికూరల్లో సింథటిక్ పాలనే అధికంగా వాడుతున్నట్లు ఎన్నోసార్లు పట్టుబడిన సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. బీహార్, ఒడిశా,ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీ బయటపడింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపా రులు ఎన్నోసార్లు పట్టుబడుతున్నారు. గత నెలలో కూడా పట్టుబడ్డాయి. అంతకుముందు ఒక పాల వ్యాపారి ఇంటిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనాలతో తయారు చేసిన పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడ బడితే అక్కడ, ఏ నీళ్లు అంటే ఆ నీళ్లు పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం చూపుతున్నదో గుర్తించడంలేదు. మరొక పక్క పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంత గా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న,సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను కోట్లాది రూపాయల వ్యయంతో సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటు కాక ఎనభైశాతం మంది లబ్ధిదారులు పాడిపశువులను అమ్ముకున్నారు. చివరకు పరిస్థితి ఎలా వచ్చిందంటే గ్రామాల నుంచి నగరాలకు, పట్టణాలకు కాకుండా నగరాలు, పట్టణాల నుండే గ్రామాలకు పాలప్యాకెట్లు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థి తులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డైరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరల్లో చేరుకున్నాయి. రాయితీలు, సబ్సిడీలు అన్నదాతలకు సకాలంలో అందడం లేదు. అందుకే రైతులు దానిని వదిలించుకునేందుకు ఆరాటపడుతున్నారు. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోడం వల్లనే ఈ పరిస్థి తులు దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడిపెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. ఆ కోణంలో భారత్‌అడుగులు వేయాల్సిన అవసరం గూర్చి కూడా ఆయన పదేపదే చెప్పారు. కానీ ఆ దారిలో అడుగులు వేయలేకపోతున్నారు. ఎన్నో పథకాలు చేపడు తున్నా, మరెన్నో సబ్సిడీలు ఇస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలతోసహా భూముల ధరలు విపరీతంగా పెరగడంతో పశువులను మేపుకునేందుకు బీడుభూములు కరవైపోయాయి. రైతులు ఎవరి భూములకు వారు పటిష్టమైన కంచెలు వేసుకుంటున్నారు. ఫలితంగా దాణానో, గడ్డో కొని వేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అది రైతుకు గిట్టుబాటు కావడంలేదు. ఫలితంగా చిన్నసన్నకారు రైతుల్లో అధికశాతం పాడిపరిశ్రమకు మంగళంపాడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు క్షేత్ర స్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగా పాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు చేయూత నిస్తేతప్ప ఈ సమస్య అధిగమించే అవకాశాలుకన్పించడం లేదు. ఇందులో నిర్లక్ష్యంచేస్తే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం మరింతగా పెరిగి అది పూడ్చేందుకు కల్తీ పాలు విస్తరించి ప్రజారోగ్యాన్ని కాటువేయక తప్పదు.

బాధ్యతని ఇతరులపై మోపడం కన్నా పంచుకోవడంలోనే ఉపశమనం ఉంటుంది.



జార్జి ఇలియట్

మనకున్న దానితో సంతృప్తిపడడం సబబే అయినా మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.



షేక్స్పియర్

# మళ్లీ సాధారణ మణిపూర్ సాధ్యమా?

**రెండుతెగల విషయంలో పారదర్శకత ప్రదర్శించని, తమ తెగ కొమ్ముకాయాలనే అధికారుల వల్లనే ఈ పరిస్థితులు వచ్చాయని చాలా మంది పరిశీలకులు నమ్ముతున్నారు. అలాంటి లోపాలను పరిగణనలోకి తీసుకొనే చర్యలు కేంద్రం తీసుకుంటే క్రమేపీ విభజనతో కూడిన ఆలోచనా విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రజాపాలనను నెలకొల్పాలని, రాష్ట్రపతి పాలనను తీసేయాలని కొందరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి ఎక్కువ మంది ఎమ్మెల్యేలు పలు సపోర్టు చేస్తారని వారి వాదన. హ్రస్వదృష్టితో కాకుండా, పారదర్శకంగా దూరదృష్టితో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు, తొందరపడకుండా, స్వలాభం చూసుకోకుండా తీసుకోగలుగుతేనే ప్రజలలో మళ్లీ నమ్మకం ఏర్పడి మణిపూర్ మామూలు స్థితికి వచ్చే అవకాశం ఉంది. ఇరుతెగల ప్రజాప్రతినిధుల ఏకాభిప్రాయం సాధించగలుగుతేనే మణిపూర్‌లో శాంతి ఏర్పడుతుంది.**



రావులపాటి సీతారాంరావు

పహల్గాం సంఘటన కొన్ని అత్యంత ప్రాధాన్య విషయాలను మరుగుపడేసింది. వాటిల్లో మణిపూర్ ఒకటి. జాతుల మధ్యవైరం, మణిపూర్‌ను అల్లకల్లోలం చేసింది. బిజెపి పార్టీకి చెందిన ముఖ్యమంత్రి ఎన్. బిరేన్‌సింగ్ రాష్ట్రంలో చెలరేగిన అల్లర్లను కంట్రోల్ చేయడంలో విఫలమయినందున మూడు నెలల క్రిందట ప్రసిడెంట్ పాలన ఆ రాష్ట్రంలో ప్రకటించడం జరిగింది. రాష్ట్రపతి పాలనతో చాలావరకు అల్లర్లు, వీధుల్లో కాల్పులు సద్దుమణిగాయి. మే 2023 నుంచి మొదలైన ఈ శాంతి భద్రతల సమస్య కొంతవరకు నియంత్రణలోకి వచ్చినట్లుగా ఉంది. పోలీసుల నుంచి లూఠీ చేయబడ్డ తుపాకులూ, మందుగుండు సామాగ్రి మిలిటెంట్లు తిరిగి ఇచ్చేశారు. వీధుల్లో ఇదివరకటిలా ఇష్టమొచ్చిన రీతిలో తిరగటం మానేస్తారు. అయినంతమాత్రాన పూర్తిగా శాంతిస్థాపన మణిపూర్‌లో జరిగినట్లుగా భావించటం తగదు. ప్రజల రాకపోకలు, సరుకుల రవాణా, హైవేస్‌లోనూ పర్వత ప్రాంతాల్లోనూ, లోయ ప్రాంతాల్లోనూ సాధారణ స్థాయిలో ఇంకా ఇబ్బందులు లేకుండా జరిగే పరిస్థితులు రాలేదు. మైతీయి, కుకీజో అనే రెండు తెగల మధ్య 2023 సంవత్సరం నుంచి అనేక విషయాలల్లో వైషమ్యాలు వచ్చాయి. మైతేయి తెగ ఇంఫాల్ వాలీ ప్రాంతంలో, కుకీజో తెగ చుట్టుపక్కల ఉన్న పర్వత ప్రాంతాల్లో నివసిస్తారు. భూ తగాదాలూ, వనరులు పంచుకోవటంలోనూ, అవకాశాలు అందిపుచ్చుకోవటంలోనూ, మణిపూర్ రాష్ట్రంలోని ఈ రెండు గ్రూపుల మధ్య శాంతి భద్రతలు స్తంభించే స్థాయికి సంఘర్షణలు చెలరేగాయి. ప్రసిడెంట్ పాలనతో అస్తవ్యస్త పరిస్థితులు ఈ మధ్యనే కొంత కుదుటపడ్డాయి. కానీ సంఘర్షణకు దారితీసిన సమస్యలు పరిష్కారం లేకుండా అంతే ఉండటం వల్ల సర్దుబాటు స్థితి వచ్చిందని చెప్పలేం. పర్వత ప్రాంతాల్లోని ప్రజలూ, వ్యాలీలోని వారు ఇంకా వారివారి నివాసాలకూ, గ్రామాలకూ చేరుకోలేదు. సంఘర్షణల అదుపు తర్వాత కూడా భయం భయంగా బయటనే కాలం గడుపుతున్నారు. షిరుయిలిల్లీ ఫెస్టివల్ ఇంఫాల్ వ్యాలీలో ఈ మధ్య జరిగినప్పుడు ఆ ప్రాంతం జిల్లా యుక్రుల్‌లోకొన్ని సంఘటనలు జరగడంతో మళ్లీ ఇబ్బందుల్లోనే ప్రజలు గడుపుతున్నారా అనే అనుమానం కలుగుతున్నది. స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు బస్సు కొందరు పత్రికా విలేకర్లతో కుకీ–జోకు దగ్గరగా ఉన్ననివాస ప్రాంతాల్లోకి వచ్చినప్పుడు కొందరు సెక్యూరిటీగా ఉన్నవారు బస్సుకు స్టేట్ పేరును కప్పిపుచ్చే విధంగా స్టిక్కర్స్ అంటించడంతో రగడ ప్రారంభమయింది. ఏ గొడవలూ తలెత్తకుండా చేయడానికి భద్రంగా బయటకు పోవడానికి బహుశా జర్నలిస్టులు ఆవిధంగా చేసి ఉండవచ్చు. కానీ అక్కడివారు ప్రత్యేక రాష్ట్రం కోసం, ఆ విధంగా మణిపూర్ రాష్ట్రం పేరును కప్పిపుచ్చారని తప్పుగా అర్థం చేసుకున్నారు. కుకీ–జో పర్వత ప్రాంతంలోని ప్రజలు కోరుకుంటున్నది ప్రత్యేక రాష్ట్ర హోదానే. అయితే గొడవ పతాకస్థాయికి చేరుకోక మునుపే ఫెస్టివల్ నిర్వహిస్తున్నవారు గట్టిగా గొడవ చేసే



వారిని కట్టడి చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. కేంద్ర ప్రభుత్వానికి మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పటం ఒక గడ్డు సమస్యగానే మిగిలింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఇరు పక్షాల వారిని అంటే ఇరు తెగలవారిని గట్టి చర్యలతో అదుపులో పెట్టకపోతే శాంతిభద్రతలకు భంగం మాట అటుంచి మరింత కల్లోల మణిపూర్‌ను చూడక తప్పదేమో! రాష్ట్రపతి పాలన కేవలం నిప్పుల మీద నీళ్లు చల్లడం లాంటిదే. అసలు మూలాల్లోకి వెళ్లి వాలీలోని ప్రజలకూ పర్వతశ్రేణి ప్రజలకు ఒక అవగాహన త్వరితగతిన కుదర్చకపోతే మణిపూర్ రాష్ట్రం ఒకే రాష్ట్రంగా మనుగడ సాగించడం అసాధ్యమేమో. రెండు తెగలను రెచ్చగొట్టే రాజకీయాలనూ, నాయకులనూ అదేధోరణిలో నిర్లిప్తంగా ఉపేక్షిస్తే, పరిస్థితులు కేంద్ర పరిధి దాటిపోవచ్చు. భారత దేశంలోని ప్రాంతీయ ప్రజల అనుభవాలనూ, వారి ఉద్యమాలనూ ఒక్కసారి తిరిగేసి చూసుకుంటే విభేదాల కారణాలు కేవలం మాటపట్టింపుతోనో, పదవి రాని పరిస్థితిలోనో, ఇగోల వల్లనో రాజకీయ నాయకులు నిప్పును రాజేసి, మంటను ప్రజ్వలింపచేసి వెనక్కురాని పరిస్థితులను కల్పించి రెండు కాదు, మూడు నాలుగు రాష్ట్రాలుగా ప్రజలను విభజించే విధంగా వాతావరణాన్ని విజయవంతంగా కల్పించగలరు. మణిపూర్ కాకులు చింపిన విస్తరికాక మునుపే కేంద్రం కఠిన చర్యలు, సమయోచిత కారణాలతో తీసుకోగలుగుతేనే మణిపూర్ విభజింపబడని రాష్ట్రంగా ఉంటుంది. కేవలం తెగలను ముందుపెట్టుకొని విధ్వంసాన్ని సృష్టించే వారిని తగు రీతిలో అదుపులో ఉంచక తప్పని పరిస్థితి. శాంతికోసం రాజకీయంగా మణిపూర్ ప్రజల శ్రేయస్సుకోసం కేంద్రం కూడా ఎత్తుగడలు వేయకతప్పదు. అయితే ప్రభుత్వంలోని పార్టీ మనుగడ కోసం ఆ సర్దుబాట్లు తలపెట్టే, బిజెపి పార్టీ మణిపూర్‌లో అధికారంలో ఉండికూడా వెనకడుగు వేయాల్సిన పరిస్థితులు ఏర్పడటం మరిచిపోకూడదు. మెజార్టీ ఒప్పుదలను సాధించే విధంగా కేంద్రం మణిపూర్‌లో అడుగులు వేయాలి. శాంతి పరిరక్షణ తర్వాత ప్రభుత్వం ఎవరు ఏర్పాటు చేయాలి అన్నది సమస్య కాదు. ఎవరు ప్రభుత్వంలోకి వచ్చినా మణిపూర్‌లోని రెండు తెగల ప్రజలు ఒకే తాటిమీద మనుగడ సాధిస్తున్నాయా లేదా అన్నదే ముఖ్యమైన అంశంగా తీసుకోదల్చుకున్న చర్యల్లో భాగంగా ఉంటేనే పరిష్కారాలు ఫలవంతంగా ఉంటాయి. ఆమోదయోగ్యమైన వాతావరణ ఏర్పడుతుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ వ్యవస్థలపై అపనమ్మకం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని విశ్లేషకులూ అక్కడి పరిస్థితుల అవగాహన ఉన్నవారూ అంటున్నారు. రెండుతెగల విషయంలో పారదర్శకత ప్రదర్శించని, తమ తెగ కొమ్ముకాయాలనే అధికారుల వల్లనే ఈ పరిస్థితులు వచ్చాయని చాలా మంది పరిశీలకులు నమ్ముతున్నారు. అలాంటి లోపాలను పరిగణనలోకి తీసుకొనే చర్యలు కేంద్రం తీసుకుంటే క్రమేపీ విభజనతో కూడిన ఆలోచనా విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రజాపాలనను నెలకొల్పాలని, రాష్ట్రపతి పాలనను తీసేయాలని కొందరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి ఎక్కువ మంది ఎమ్మెల్యేలు పలు సపోర్టు చేస్తారని వారి వాదన. హ్రస్వదృష్టితో కాకుండా, పారదర్శకంగా దూరదృష్టితో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు, తొందరపడకుండా, స్వలాభం చూసుకోకుండా తీసుకోగలుగుతేనే ప్రజలలో మళ్లీ నమ్మకం ఏర్పడి మణిపూర్ మామూలు స్థితికి వచ్చే అవకాశం ఉంది. ఇరుతెగల ప్రజాప్రతినిధుల ఏకాభిప్రాయం సాధించగలుగుతేనే మణిపూర్‌లో శాంతి ఏర్పడుతుంది. ●

# అదుపులేని మైక్రోఫైనాన్స్‌ల ఆగడాలు!

కామిడి సతీష్ రెడ్డి

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలు శృతి మించిపోతున్నాయి. గతంలో పలువురు పేద మహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రో ఫైనాన్స్‌లు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారిపాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్స్‌లను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజుకున్న మైక్రో ఫైనాన్స్‌లు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీవారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్స్‌ల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు. సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాలలో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళలు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు.కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థిక క్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ప్రారంభంలోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణవాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు, రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్స్‌లు విజృంభిస్తున్నాయి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రోరుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్స్‌ల ఏజెంట్లు పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిల్లు తిరుగుతున్నారు. 10 మందితోసంఘాలు ఏర్పాటు చేయించి రుణ మంజూరు తంతును పూర్తిచేసి వారంవారం రుణ వాయిదాలను వసూలు చేస్తున్నారు. మొదటి విడతగా ఒక్కో సభ్యురాలికి రూ.30వేల మైక్రో రుణం మంజూరు చేస్తూ క్రమేపీ రుణపరపతిని పెంచుతున్నారు. అంతేకాక ఆస్తులపై మార్టిగేజీ లోన్‌లు కూడా



ఇస్తున్నారు. దీంతో పలువురు మహిళలు సంఘాలుగా ఏర్పడిన స్తోమతకు మించి మైక్రోరుణాలను స్వీకరిస్తూ చెల్లించలేక చతకిలపడుతున్నారు. రుణ వాయిదా చెల్లించే రోజున ఇంటికి తాళంపెట్టి వెళ్తున్న సందర్భాలు, ఫోన్‌లో అందుబాటులో ఉండని పరిస్థితులు పెరుగుతున్నాయి. దీంతో సంఘం మిగతా సభ్యులు, మైక్రోఫైనాన్స్ ప్రతినిధులు సభ్యురాళ్ల ఇంటి ముందు గొడవలు చేస్తున్నారు. గతంలో రుణగ్రహీతలైన సభ్యురాళ్లు మరణిస్తే రుణ చెల్లింపు జరిపే వరకు అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకున్న పరిస్థితులు ఉండేవి. నేడు కూడా అలాంటి దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదాలు ఉన్నాయని పలువురు అంటున్నారు. మహిళలతోపాటు పురుషులు కూడా సంఘాలుగా ఏర్పడి మైక్రోరుణాలు పొందుతుండటంతో ఆయా కుటుంబాలపై ఆర్థిక భారం మరింత పెరుగుతోంది.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో వేలాది మైక్రోఫైనాన్స్‌లు వున్నా అన్ని చెన్నై రాష్ట్రం నుండే కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉన్నాయి రూ.30 వేల నుంచి రూ.2లక్షల వరకు ఇస్తున్న రుణాలను 48 వారాల్లో సమ వాయిదాలతో చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క వాయిదా చెల్లింపులో ఆలస్యం జరిగినా భారీ జరిమానాతో వసూళ్లుచేస్తున్నారు. సకాలంలో వాయిదాలు చెల్లించని రుణ గ్రహీతల పరువును బజారులో నిలదీస్తున్నారు.దీంతో వాయిదాల చెల్లింపునకు కూడా పలువురు మహిళలు అధిక వడ్డీతో అప్పులు చేస్తున్న పరిస్థితి. ఈ క్రమంలో మైక్రోఫైనాన్స్‌లను నిషేధించాలంటూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో పలు పేద కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదాలు ఉన్నాయి. అవగాహనరాహిత్యం, ఆర్థిక అవసరాలకోసం అధికవడ్డీతోరుణాలు తీసుకుంటున్న పలువురు మహిళలు వాయిదాలు చెల్లించలేక మొహం చాటేస్తున్న పరిస్థితిఉంది. స్తోమతకు మించి రుణాలు మంజూరు జరుగుతుండడంతో తిరిగి చెల్లించలేక ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ప్రభుత్వంస్పందించకుంటే త్వరలోనే గత దుర్ఘటనలు పునరావృత్తమ య్యే ప్రమాదం ఉంది. మైక్రో ఫైనాన్స్‌ల రుణాలతో సమ భావన, స్త్రీనిధి రుణాలను పలువురు మహిళలు సక్రమంగా చెల్లించలేకపోతున్నారు. మైక్రోరుణవాయిదా ప్రతీవారం చెల్లించాల్సి ఉండడంతో బ్యాంకు లింకేజీ రుణాలను మహి ళలు సక్రమంగా చెల్లించలేకపోతున్నారు. వారంవాయిదా చెల్లింపులోఏమాత్రం ఆలస్యంజరిగినా మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు సంబంధిత మహిళలను వేధింపులకు గురిచేస్తున్నారు. దీంతోప్రభుత్వం మైక్రో ఫైనాన్స్‌లపై చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో లింకేజీ రుణాల బకాయిలు పెరుగడంతో పాటు పలువురు మహిళల జీవితాల్లో మైక్రో రుణాలు తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రభుత్వాలు వీని మీద ఆంక్షలు విధించాలి. ●

# వృత్యంతర శిక్షణ ఉపాధ్యాయులకు ఉపయోగమేనా?

భాస్కర్ యలకంటి

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని కొఠారి కమిషన్ వ్యాఖ్యానించింది. ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి. తరగతి గదిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకొని ఎప్పటికప్పుడు నవీకరణ చెందవలసిన ఆవశ్యకత ఉన్నది. బోధనలో సరికొత్త మెలకువలను, బోధనకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడంతోపాటు నూతన వ్యూహాలకు పదును పెట్టడానికి గాను తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ(ఎస్సీ ఈఆర్టీ) నిత్యం ఉపాధ్యాయ లోకాన్ని సన్నద్ధం చేస్తున్నది. అందులో భాగంగానే పాఠశాలలు ప్రారంభం కావడానికి ముందే వేసవికాలంలో వృత్యంతర శిక్షణకు శ్రీకారం చుట్టింది. దీనికి గాను రాష్ట్ర,జిల్లా స్థాయిలలో శిక్షణ పొందిన రిసోర్స్‌పర్సన్స్ మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణను అందిస్తున్నారు. పిల్లల్లో కనీస అభ్యసనా సామర్థ్యాలు లేవని పలునివేదికలు ఘోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లల్లో కనీస అభ్యసనా సామర్థ్యాలను తీసుకువస్తూనే వాటిని మరింతగా మెరుగుపరిచే క్రమంలో ఉపాధ్యాయునికి ఎదురయ్యేసవాళ్లకు ఈ వృత్యంతర శిక్షణ పరిష్కార మార్గాలను ఏ మేరకు చూపెడుతుందో పరిశీలిద్దాం! పిల్లల్లో అభ్యసన స్థాయి భేదాలు ఉండడం, ఆ అంతరాలను పూడ్చడానికి సరైన వ్యూహాలు కొరవడడం, దానికి తగ్గ సమయం కూడా లేకపోవడం వంటి లోపాలను గుర్తించిన పరిశోధన మండలి వాటిని సవరించడం కోసం ఈ వృత్యంతర శిక్షణకు పూనుకుంది. అభ్యసన సామర్థ్యాలను స్థాయిల వారీగా పెంపొందించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం. ఈ శిక్షణలో భాగంగా రూపొందించిన కరదీపిక ఉపాధ్యాయునికి మార్గదర్శిగా నిలుస్తుందని, తార్కిక ఆలోచనకు పదునుపెడుతున్నదని, పిల్లల అభ్యసనంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి కొన్ని వ్యూహాలను అందించిందని, పాఠ్యపుస్తకాలకు అనుబంధంగా రూపొందించిన వర్క్ షీట్లలో ఉన్న కృత్యాలను ప్రాక్టీస్ చేయడంలో ఉపాధ్యాయునికి అనుసంధాన సాధనంగా ఉపయోగపడుతుందని, అంతేకాక ఉపాధ్యాయుడు క్షేత్రస్థాయిలో అవసరానికి అనుగుణంగా నూతన వ్యూహాలను రచించడానికి సైతం దోహదపడుతుందని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పాఠ్యాంశాలలో అంతర్లీనంగా చోటుచేసుకున్న వివిధ సామర్థ్యాలను కరదీపిక ద్వారా తెలుసుకోవచ్చు. అట్లే మూసపద్ధతి బోధనకు స్వస్తిపలికి కనీస సామర్థ్యాల సాధన



కోసం ఉపాధ్యాయుడు నిశిత పరిశీలన చేయడానికి దోహదపడుతుంది. బోధనలో చోటుచేసుకున్న విభిన్న భావనలలో ఏ భావన విద్యార్థికి అత్యంత ఉపయోగకరమో దాని వైపు ఉపాధ్యాయుడు మొగ్గుచూపేలా చేస్తుంది. ఉదాహరణకు తెలుగు భాషా అభ్యసనంలో భాగంగా వివిధ ఉపగమక్రమాలను ఏర్పర్చుకొని సరైన సమగ్ర ఉపగమనాన్ని నిర్మించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రాథమిక స్థాయి పిల్లలకు గట్టి పునాది వేయాలనే ఆశయంతో నూతన జాతీయ విద్యా విధానం2020 ద్వారా 'నిపుణ్ భారత్' కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా 'ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ' పేరుతో జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో కనీస సామర్థ్యాల పెంపుతో పాటు అభ్యసన ఫలితాలు రాబట్టడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. పలు రాష్ట్రాలు వీటిని అనుసరిస్తూనే ఆయా రాష్ట్రాలకు అనుగుణంగా ప్రత్యేకంగా అదనంగా మరికొన్నింటిని జోడించుకుంటున్నాయి. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీలో గణితం, భాషా పరిజ్ఞానాన్ని పరీక్షించడంతో పాటు ఇప్పుడు పరిసరాల విజ్ఞానాన్ని కూడా మూల్యాంకనం చేయనున్నారు. అంతేకాకుండా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీకి కృత్రిమ మేధను జోడించి గణితంలో,భాషా పరిజ్ఞానంలో పిల్లల్లో మరింత ఆసక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో సాంకేతిక సాధనాలు రూపకల్పన చేయబడ్డాయి. ఐటీ హబ్‌గా ఆవిర్భావం చెందుతున్న తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉందని, దక్షిణ భారతదేశంలోనే రాష్ట్రంగా నిలిచిందని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(అసర్) అనుసరించి దేశంలో తెలంగాణ రాష్ట్రం విద్యా ప్రగతి నివేదికలో అట్టడుగు స్థాయిలో ఉన్నప్పటికీ కరోనా తర్వాత దేశంలోని వివిధ రాష్ట్రాల నివేదికల్ని పరిశీలిస్తే గతంతో పోలిస్తే విద్యా ప్రగతి 6 శాతం వృద్ధి చెందినదని నివేదిక పేర్కొనడం విశ్లేషకుల్ని సైతం ఆశ్చర్యపరిచింది. దీనికి ప్రధానకారణం ఉపాధ్యాయులకు నిరంతరం అందిస్తున్న శిక్షణయే అని తేటతెల్లమైంది. కానీ కేవలం శిక్షణ ద్వారా మాత్రమే విద్యా ప్రగతిలో అనుకున్న స్థాయిని అందుకోలేమని దానికి ప్రభుత్వం కూడా నిర్మాణాత్మక చేయూత అందించవలసి ఉన్నదని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.మరోపక్క బహుళ తరగతి బోధన, బహుళస్థాయి బోధన ఒక సవాలుగా నిలుస్తున్నది. దీన్నిఅధిగమించడానికి విద్యార్థులు తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను సమీప పాఠశాలలో విలీనం చేసి తరగతికి ఒక ఉపాధ్యాయుడు,సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు అనేకోణాన్ని ఆవిష్కరించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని విద్యాభిమానులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలంటే బడ్జెట్‌లో విద్యకు 30శాతం నిధులు కేటాయించాలని అలాకాకున్నా కనీసం 15-20శాతం వరకు కేటాయించాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ●

# ప్రజావాక్కు



## తెలగ కులాన్ని బీసీగా గుర్తించాలి

**దశాబ్దాలుగా** అన్ని రంగాల్లో వెనకబడి కుంగిపోతున్నా తెలగ కులాన్ని బీసీగాగుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కాపుకులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్న తెలగ కులాన్ని బీసీగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగకులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగులు సంపాదించలేకపోయాం. రాజకీయాల్లో రాణించలేకపోయం. అందుకే మా జీవితాల్లో ప్రగతి సూర్యోదయాన్ని చూడలేకపోయాం. మా కన్నీటి కథలు పాలించే ప్రభుత్వాలను కదిలించలేకపోయాయి. ఇది చాలా బాధాకరం. అందుకే ఉత్తరాంధ్రలో తెలగకులాన్ని జాగృతం చేయడానికి కంకణం కొట్టుకుంటున్నాం.

- గన్ని అశోక్ కుమార్, విశాఖపట్నం

## మహానాడు తీర్మానాలు

**ఇటీవల** జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో అనేక అద్భుతమైన తీర్మానాలు ఆమోదించడాన్ని గమనించడం హర్షదాయకం. రైతు సంక్షేమం, యువత ఉపాధి, మహిళాసాధికారత, ఆర్థిక స్వావలంబన, పేదరిక నిర్మూలన, సమానత్వం వంటి అనేక కీలక అంశాలపై పార్టీ తీసుకున్న స్పష్టమైన దిశ, అభివృద్ధిపట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. అయితే ఇటువంటి సదస్సుల్లో తీర్మానాలుచేయడం ఒక్కటేసరిపోదు. అవి కేవలం ప్రకటనలుగా, కాగితాలపైనే మిగిలిపోకుండా, కార్యాచరణ రూపంలో అమలవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. తీర్మానాలు ఆచరణలో పెట్టగలిగితే, ఆంధ్రప్రదేశ్ తిరుగులేని అభివృద్ధి దిశగా అడుగులు వేయగలదు. ప్రజలు నమ్మే నాయకత్వం అంటే మాటకంటే మించి చేసే కార్యం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఉపాధి హామీ కార్యక్రమాలు చేపట్టాలి

**భూమి** అభివృద్ధి కార్యక్రామాలవల్ల భూమి చదును పనుల వల్ల రైతు కోణంలో ఉపాధి హామీపని రైతులకు ఉపయోగకరంగా మారుతుంది. బీడు భూమినిసాగులోకి తేవడంవల్ల రైతు భూమి పంటకు యోగ్యంగా మారడం వల్ల రైతుసంపద కూడా పెరుగుతుంది. ప్రభుత్వం ఇటువంటి పనిని ప్రోత్సహించాలి.

- భారత అవినాష్, జనగామ

## బి.ఆర్.ఎస్‌లో లుకలుకలు

**బి.ఆర్.ఎస్.పార్టీ** రాజకీయ,కుటుంబ లుకలుకలతో, కాంగ్రెస్, బి.జె.పి.ల ప్రభావంతో నీరసించి వెనుకబడిపోతున్నది. అయినా కె.టి.ఆర్, హరీష్ రావులు తమ నైపుణ్యంతో పార్టీ మనుగుడుకు భంగం రాకుండా కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఎండగడుతూ ముందుకు సాగుతున్నారు. ఈ మధ్యలో కె.సి.ఆర్. తనయ కవిత తన రహస్య లేఖ బహిర్గతం కావడంతో బి.ఆర్.ఎస్. పార్టీ పునర్వికాసానికి బీటలు పడుతున్నాయి. ఆమె కాంగ్రెసు పార్టీలో చేరతారని, కొంతమంది ఎమ్.ఎల్.ఎ.లను తనతో తీసుకువెడతారని వార్తలు వైరల్ అయ్యాయి. జాగృతి పార్టీ పెడతారనివస్తున్నవార్తలు వాస్తవరూపం దాలిస్తే బి.ఆర్.ఎస్. బలం పలుచబడిపోవడం ఖాయం. ఆంధ్రలో షర్మిల రాజకీయ పాత్రను ఎవరూ పట్టించుకోవట్లేదు. ఇదే పరిస్థితిని తెలంగాణాలో కవిత ఎదుర్కొనవలసి వస్తుంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## శాంతికి మార్గం చూపే సాధనం

**మంచితనాన్ని** మించినది ఏదీ లేదు. కరడు రాతి గుండెను సైతం కరిగించగల శక్తి మంచితనానికి ఉంది. మంచితనం గల మనిషి సాటి మనిషికి సాయం చేస్తాడు. తన మంచితనంతో శత్రువును సైతంమిత్రుడిగా చేసుకోగలుగుతాడు. అందరికి అవసరంగా నిలుస్తాడు. ఈ విధంగా మంచితనం మనిషికి ఎంతో మేలు చేస్తుంది. అందుకే సమాజంలో ప్రతిఒక్కరు మంచితనంతో మసలుకోవటం అలవరుచుకోవాలి. మంచితనం కరవైతే సమాజంలోశాంతిసౌఖ్యాలు కూడాకరవవుతాయి. శాంతి సౌఖ్యాలకు మార్గం చూపే సాధనం నిస్సందేహంగా మంచితనమే.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంతా రాజకీయమే

**భారతదేశానికి** స్వాతంత్ర్యం సిద్ధించాక పాకిస్థాన్‌తో మూడుసార్లు యుద్ధం జరిగింది. ఆ మూడుసార్లు భారతే విజయం సాధించింది. అప్పట్లో లక్షలాది మంది సైనికులు, అత్యాధునిక ఆయుధాలు భారత్ వద్ద లేకపోయినా, పాక్‌పై అలవోకగా విజయంసాధించగలిగింది. అయితే ఆసమయంలో ప్రధాన మంత్రులుగా ఉన్నవారు సైనికులు సాధించిన విజయాలను తమ విజయాలుగా చెప్పుకోలేదు. ఎలాంటి ప్రచారం చేసుకోలేదు. యుద్ధం చేసి గెలిచింది సైనికులు కాబట్టి. ఆ సమయంలో ప్రధాన మంత్రులుగా ఉన్నవారు ఇతర రాజకీయ నాయకులు విజయోత్సవాలను చేసుకోలేదు.

-మిథునం, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam


3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 10+4 వెల: 6.50

వరదలతో మణిపూర్ అతలాకుతలం

నాన్ బెయిలబుల్ వారంటుపై జార్ఖండ్ హైకోర్టుకు రాహుల్

9లో

# కొల్లేరును రక్షించుకుందాం



## ● ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం ● ఉప్పుటేరు డ్రెయిన్ అడ్డంకుల తొలగింపునకు తక్షణ చర్యలు ● 5న రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కల ప్లాంటేషన్ ● సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యావరణ టపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లెరు సరస్సుకు సంబంధించిన అనేక అంశాలు సమీక్ష సమావేశంలోనే ఆరా తీసారు. సరస్సుకు సంబంధించిన నివేదికలను ఆయన క్షుణంగా అధ్యయనం చేసారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు. కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ... కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలన్నారు.కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్‌పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి. నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు ఆక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి" అని సిఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ..కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సిఇసిని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి" కొల్లేరు సరస్సు ఆంధ్రా ప్రాంతానికి అత్యంత గుర్తింపు తెచ్చిన లేక్ అన్నారు. ఈలేక్‌ను సుందరంగా తీర్చి దిద్దుకోవాలి. ఆయా తరుణాల్లో దేశ విదే >>6



వంగాల అజయ్ రెడ్డి



రజత్ గుప్తా



దేవదత్ మాజ్జి

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2025లో తెలుగు విద్యార్థుల హవా

ఇడబ్ల్యుఎస్‌లో వంగాల అజయ్ రెడ్డి ఫస్ట్ ర్యాంక్

ఒబిసి-ఎన్‌సిఎల్‌లో జ్ఞానరుత్విక్‌సాయి టాప్

ఆలిండియా మొదటి ర్యాంక్ రజత్ గుప్తా

వడ్లమూడి లోకేష్ ఆలిండియా టెన్త్

నేటినుంచి జోసా కౌన్సెలింగ్ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో బిటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. జనరల్-ఇడబ్ల్యూఎస్ కోటాలో వంగాల అజయ్‌రెడ్డి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించగా, ఒబిసి-ఎన్‌సిఎల్ కోటాలో ధర్మన జ్ఞాన రుత్విక్ సాయి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. జెఇఇ అడ్వాన్స్‌డ్-2025లో రజత్‌గుప్తా 332 మార్కులతో ఆలిం >>6

## రేపు సంక్రాంతి, దీపావళి కలిపి చేసుకుందాం

### 4తో కూటమి సర్కార్‌కు యేడాది పూర్తి: డి.సిఎం పవన్



**విజయవాడ, జూన్2, ప్రభాత వార్త ప్రతినిధి:** కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వంలో, రాష్ట్రంలో కూటమి సారథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి జూన్ 4న ఏడాది పూర్తి కానున్న నేపథ్యంలో ఆ రోజును సంక్రాంతి,దీపావళి పండుగల కలబోతగా చేసుకోవాలని జనసేన నాయకులు,కార్యకర్తలకు ఆ పార్టీ అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. జూన్ 4న వాకిళ్లను రంగవల్లులతో అలంకరించండి. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించండి. వైఎస్సార్సీ నేత పీడవిరగడై ఆ రోజుకు ఏడాది పూర్తయిన సందర్భంగా సాయంత్రం ఇళ్ల ముందు దీపాలు వెలిగించి,బాణసంచా కాల్చండి. ఈ వేడుకల్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి, విస్తృతంగా డిజిటల్ ప్రచారం చేప >>6



సోమవారం న్యూఢిల్లీలో ప్రధానిమోడీతో భేటీ అయిన పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా

### ఉగ్రవాదం, సైబర్‌నేరాలపై

## భారత్-పరాగ్వే ఉమ్మడిపోరు

### ద్వైపాక్షిక భేటీలో ప్రధానిమోడీ,పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా

**న్యూఢిల్లీ, జూన్ 2 :** ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం మరియు పరాగ్వే ఐక్యంగా ఉన్నాయని మరియు సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణావంటి ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి ఐక్యంగా పనిచేయడానికి అపారమైన అవకాశం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం అన్నారు. పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా పలాసియోస్‌తో ప్రతినిధి బృందం స్థాయి చర్చలలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. మొత్తం సహకారాన్ని విస్తరించే మార్గాలను అన్వేషించడానికి పెనా ఈ ఉదయం మూడు రోజుల భారతదేశ పర్యటనకు ఢిల్లీ చేరు >>6

## నదులు, కాలువల్లో జలరవాణా

### విజయవాడలో బోట్ మారథాన్‌ను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జనార్దన్ రెడ్డి



సోమవారం విజయవాడ కృష్ణానదిలో బోట్ మారథాన్ జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా, గోదావరిసహా నదులు, సాగునీటి కాలువల్లో జలరవాణా చేపడతామని ఎపి రాష్ట్ర రోడ్లు,భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు ..జల రవాణా ద్వారా ప్రయాణికులను తక్కువ ఖర్చుతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు తగిన ప్రణాళికలు రచిస్తున్నాము.. రాష్ట్రంలోని జలరవాణా మార్గాలు.. జల రవాణాకు ఉన్న అపారమైన అవకాశాలపై ముఖ్యమంత్రికి ఒక నివేదిక సమర్పించి అనంతరం అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

విజయవాడలోని పున్నమి ఘాట్‌లో ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "బోట్ మారథాన్" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఏర్పాటు చేసి నేటికి 2 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడ ప్రకాశం బ్యారేజ్ ఎగువన "బోట్ మారథాన్" కార్యక్రమంను జెండా ఊపి మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పున్నమి ఘాట్‌కు విచ్చేసిన మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా కృష్ణా నదిలో ఎపి టూరిజంబోటులో పున్నమి ఘాట్‌నుంచి గొల్లపూడి వరకుమంత్రి బిసి జనార్దన్ రెడ్డి ప్రయాణించారు. బోటు ప్రయాణంలో భాగంగా.. కొద్దిసేపు బోటును డ్రైవ్ చేసి అందరిని మంత్రి ఆశ్చర్యపరిచారు,"బోట్ మారథాన్" కార్యక్రమంలో భాగంగా కృష్ణానదిలో తమ విన్యాసాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. కృష్ణానదిలో తమ బోటు విన్యాసాలతో ఆహూతులను అబ్బురపరిచిన చిన్నారులను ప్రత్యేకంగా మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అభినందించారు...ఈ "బోట్ మారథాన్" కార్యక్రమంలో మంత్రితో పాటు పాల్గొన్న సంస్థ ఛైర్మన్ జెడ్. శివప్రసాద్, ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ ఎపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంస్థ సిఇ రాఘవరావు పాల్గొన్నారు. ఇక ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ రెండవ వార్షికోత్సవం సందర్భంగా బోటులో మంత్రి జనార్దన్‌రెడ్డి కేక్ >>6

## కాపు ఉద్యమకారులకేసులపై హైకోర్టులో అప్పీలు

### హోంశాఖ నుంచి ఉత్తర్వులు జారీ

**విజయవాడ, జూన్ 2:** కాపు ఉద్యమకారులపై గత ప్రభుత్వ హయాంలో జరిగిన కేసులను కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. హైకోర్టులో అప్పీలుచేయాలని పిపిని ఆదేశిస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కాపు ఉద్యమకారులపై కేసులు కొట్టివేస్తూరైల్వేకోర్టు తీర్పు వెలువరించింది.

తాజాగా కూటమి ప్రభుత్వం మళ్లీ తుని ఘటనలో కాపు ఉద్యమకారుల కేసులు విచారించేందుకు సిద్ధమైంది. కాగా ముద్రగడ సహా ఉద్యమకారులపై కేసులు కొట్టేస్తూ గతంలో కోర్టు తీర్పుచెప్పింది. ఈ తీర్పుపై మళ్లీ అప్పీలుకువెళ్లాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయంపై కాపు ఉద్యమకారులు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నారు.

## అమరావతిలో వినూత్న బస్‌స్టేషన్లు

### 165 ఎకరాల్లో నిర్మాణం

### రాయలసీమ, ఉత్తరాంధ్ర, హైదరాబాద్ నుంచి వచ్చే బస్సులకోసం మూడు టెర్మినల్స్

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని పరిధిలోకి వచ్చే నవనగరాలల్లో అత్యాధునిక బస్‌స్టేషన్లు, డిపోలు నిర్మాణాన్ని ఆర్టీసీ చేపట్టనున్నది వీటన్నింటికి 165 ఎకరాలు కేటాయింపు కోరుతూ సిఆర్‌డిఎ (క్రడా)కు ఆర్టీసీ ప్రతిపాదనలను పంపనున్నది. రాజధాని అమరావతికి ముమ్ముందు ప్రజలరాకపోకలు పెద్ద ఎత్తున పెరగనుండటంతో.. అక్కడ ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణించేందుకు వీలుగా అవసరమైన రవాణా సదుపాయాలు కల్పించడంపై ఎపిఎస్‌ఆర్టీసిదృష్టిపెట్టింది. బస్టాండ్లు, డిపోలు, టెర్మినల్స్ నిర్మాణానికి వీలుగా భూములు కేటాయింపు జరిగేలా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇప్పటికే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు,తదితరాలకు సిఆర్‌డిఎ పరిధిలో భూములు కేటాయించారు. బస్టాండ్లు వంటివి ప్రజలకు అందుబాటులో ఉండే చోట నిర్మించాల్సి ఉంటుంది. అందుకే వీటి కోసం ఇప్పటి నుంచే భూములు తీసుకోవాలని ఆర్టీసి భావిస్తోంది. దీనికి సంబంధించి ప్రతిపానదలు సిద్ధంచేసింది. ఈ ప్రతిపాదనలను అనుసరించి బస్టాండ్లు, డిపోలకు 90 ఎకరాలు,అమరావతి మహానగర పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం... పరిపాలన, న్యాయ, ఆర్థిక, విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య, క్రీడా, మీడియా, పర్యాటక రంగాల పేరిట నవ నగరాలు నిర్మిస్తోంది.


ఈ తొమ్మిదినగరాల్లో ఒకో ౖబస్టాండ్, దానికనుగుణంగా డిపోనిర్మించనున్నారు. బస్టాండ్‌కు 5 ఎకరాలు,డిపోకు 5 ఎకరాలు చొప్పున అవసరం ఉంటుందని ప్రతిపాదిస్తునా ్నరు. ఈ డిపోలకు చెందిన బస్సులను ఆయా నగరాల మధ్య నడపడంతో పాటు,రాజధాని ప్రాంతం నుండి ఇటు విజయవాడ అటు గుంటూరుకు రాకపోకలు సాగించే వారి కోసం నడిపిస్తారు. మొత్తం3 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్ ఏర్పాటు చేస్తారు.దూర ప్రాంతాల నుంచి అమరావతికి రాకపోకలు సాగించేవారికి ఇబ్బందులు లేకుండా మూడు చోట్ల ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్ నిర్మించాలని ఆలోచనలో ఆర్టీసీ ఉంది. ఉత్తరాంధ్ర, విశాఖ వైపు నుండి వచ్చే బస్సు కోసం ఒకటి,రాయసీమ జిల్లాలు, చెన్నై, బెంగుళూరు వైపు నుండి వచ్చే బస్సుల కోసం మరొకటి,హైదరాబాద్ వైపు నుండి వచ్చే బస్సుల కోసం ఇంకొటి కలిపి మొత్తం మూడు టెర్మినల్స్ అవసరమని అంచనా అధికారులు వేశారు.అమరావతికి మూడు వైపుల దూర ప్రాంతాల నుండి వచ్చే బస్సులు...రాజధాని లోపలి వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా టెర్మినల్స్ అందుబాటులోకి తీసుకొస్తారు. ఇక్కడి నుండి సిటీ బస్సుల్లో రాకపోకలు సాగించేలా చూస్తారు.ఒక్కో టెర్మినల్‌కు 25 ఎకరాలు చొప్పున మూడింటికి కలిపి 75 ఎకరాలు అవసరమని అభిప్రాయపడుతున్నారు.

## 21న విశాఖ వేడుకతో 'యోగా'కు మహర్దశ

### 2 కోట్ల ఆంధ్రులకు యోగాలో శిక్షణ

### రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం

### వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక పర్యవేక్షణ




**ప్రభాతవార్త,ప్రతినిధి-విజయవాడ బ్యూరో:** భారతీయ యోగా విశ్వవాప్తంగా జనాదరణ పొందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కసరత్తులు చేస్తున్నాయి. యోగా ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా ఇనుమడింపచేసేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా 'యోంగాంధ్ర కార్యక్రమానికి రూపకల్పన చేసింది. యోగా ప్రతిష్ఠను పతాకస్థాయిలో చేర్చే ప్రక్రియలో భాగంగా.. అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకొని ఈనెల21న విశాఖలో 'యోగాంధ్ర ముగింపు సభను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సభకు ప్రధాని నరేంద్ర మోడీని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి, భారతీయ యోగాకు ప్రపంచ స్థాయి ప్రాచుర్యం కల్పించే దిశగా ప్రయత్నాలు ఆరంభించింది. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయపర్చి ఒక నెలపాటు రాష్ట్ర వ్యాప్తంగా.. సన్నాహక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జూన్ 21 నాటి ప్రపంచ యోగాడేను పురస్కరించుకొని దేశీయంగా పలు ప్రతిష్మాత్మక కర్యాక్రమాలు చేపట్టాలని రాష్ట్రాలకు పిలుపునిచ్చింది. ఆమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 'యోగాంధ్ర పేరుతో ప్రత్యేక తరహా కార్యక్రమాన్ని రూపొందించి ఊరూ,వాడా అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న యోగాడే విశాఖ సభకు కనీసంగా 5లక్షల పై చిలుకుగానే జనాలను సమీకరించేందుకు రాష్ట్ర సర్కారు ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. 2047 స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ మేరకు సర్వులకు సంపూర్ణ ఆరోగ్యం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తుంది.'యోగాంధ్ర విజయవంతానికి అన్నీ అంచెల్లో ప్రభుత్వ యంత్రాగాన్ని, వివిధ ప్రభుత్వ విభాగాలను,శాఖలను భాగస్వాములను చేస్తోంది.

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక పర్యవేక్షణ**

మే 21 నుంచి జులై 21 వరకు.. గ్రామ స్థాయి మొదలుకొని, మండల,డివిజన్ స్థాయిలోనూ, ఆపై జిల్లాస్థాయిలోనూ నెలపొడవునా కొనసాగే విధంగా,యోగాలో ప్రత్యేకశిక్షణతో పాటు, >>6

## చంద్రబాబు యేడాది పాలనలో దిగజారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

### -మాజీ సిఎం జగన్

**విజయవాడ జూన్ 2,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ... వైఎస్సార్‌సి అధినేత,మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఎపి ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చంద్రబాబు దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది? రాజకీయానుభవంతో >>6

## లారీని ఢీకొన్న కారు

### ఒకే కుటుంబంలోని ఐదుగురు దుర్మరణం

### మృతుల్లో ఐదేళ్ల చిన్నారి, ఎడిబి రహదారిపై దుర్ఘటన


**రాజమహేంద్రవరం సిటీ జూన్ 2, ప్రభాతవార్త:** రంగంపేట మండలం వడిశలేరు ఎడిబి రహదారిపై ఘోరప్రమాదం జరిగింది. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన బావమరిది, అక్క వారి పిల్లలు ఉన్నారు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి ఉంది. రాజానగరం మండలం రఘునాధపురం చెందిన రేలంగి శివన్నారాయణ (45), ఇతని భార్య దేవి(32), కుమార్తెలు హర్షిత( 12), వర్షిత రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడుంగొయ్యిలో నివాసం ఉంటున్న బావమరిది తీగిరెడ్డి శివ (42), ఇతని భార్య భవానీ కుమార్తె ఐదేళ్ల చిన్నారి సాప్వి అందరూ కారులో కాకినాడ బీచ్ వెళ్లి సంతోషంగా గడిపి ఇంటికి తిరిగి సోమవారం సాయంత్రం వస్తున్నారు. మార్గమధ్యంలో రంగంపేట మండలం వడిశలేరు ఎడిబి రహదారి పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న పాల లారీని వేగంగా ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో శివన్నారాయణ, దేవి, హర్షిత, బావమరిది శివ, ఇతని ఐదేళ్ల కుమార్తె సాప్వి అక్కడికక్కడే మృతి చెందారు. తలకు తీవ్ర గాయాలైన భవానీ, వర్షిణిలను చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు. హర్షిత, వర్షిత కవలపిల్లలు. మృత్యువు ఇద్దరినీ విడదీసింది. జీవితకాలం తోడుగా ఉండాల్సిన బావ బావమరిది మృత్యువులో కలిసి ఆఖరి ప్రయాణం చేశారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులను చూసి హృదయవిషాదంగా బంధువులు భోరున రోదించారు. దీనిపై రంగంపేట పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# జాతీయ రహదారి 165 రైతులకు 7.4 కోట్ల పరిహారం చెల్లింపు

## - కేంద్రం మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**భీమవరం జూన్ 2 ప్రభాతవార్ :** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసిసోమవారం పాత్రికేల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఆకివీడు – దిగమర్రు మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారి 165కు సంబంధించి భూములిచ్చిన ఆకివీడు దుంపగడప, అజ్జమూరు తదితర గ్రామాల రైతులకు రూ. 7.4 కోట్లు పరిహారాన్ని చెల్లించామన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఆకివీడు, ఉండి జాతీయ రహదారి కోసం భూములిచ్చిన రైతులకు చెల్లించాల్సిన నిధులు పెండింగ్ లో ఉన్నాయని, రైతులకు ఇవ్వాల్సిన సొమ్ములు ఇతర సమస్యలపై దృష్టి సారించి జిల్లా కలెక్టర్ నాగరాణి, ఆర్డీవోలతో రైతులకు నష్ట పరిహారాన్ని అందజేయడానికి ప్రత్యేకంగా కృషి చేశానన్నారు. రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం తోపాటు సుమారు 6, 7 సంవత్సర కాలాలకు సంబంధించిన వడ్డీని కూడా చెల్లించడం జరిగిందన్నారు. జాతీయ రహదారి నిర్మాణం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైల్వే సర్వీసులను అందుబాటులోకి తేవడానికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. జాతీయ రహదారి 216కి సంబంధించి లక్ష్మణేశ్వరం, సీతారాంపురం, మొగల్తూరు రైతులకు సుమారు రూ. 6 కోట్లు చెల్లింపుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఒక వారం రోజులులోనే ఆ సొమ్ములు రైతుల ఖాతాలలో జమ కానున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రమైన భీమవరంతోపాటు ఇతర నియోజకవర్గాల్లో మొత్తం 40 పై ఓవర్ల నిర్మాణానికి కృషి చేస్తున్నానని, ఆకివీడు నుంచి దిగమర్రు జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించనునట్లు తెలిపారు. జిల్లాలో మూడు రైల్వే స్టేషన్లను అమృత భారత్ రైల్వే స్టేషన్లుగా అభివృద్ధి చేయడం జరుగుచున్నదన్నారు. త్వరలో ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయని తెలిపారు. జిల్లాకు సంబంధించిన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి సంబంధిత అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నానని, వాటిని త్వరలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ రైళ్లను ముఖ్యమైన స్టేషన్లలో హాల్ట్ కొరకు సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. వందే భారత్ రైలును చెన్నై నుంచి నరసాపురం వరకు త్వరలో పొడిగించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుతం వందే భారత్ చెన్నై నుంచి



విజయవాడ వరకు మాత్రమే నడుస్తుందని, అలాగే అత్తిలి, వీరవాసరం లాంటి రైల్వే స్టేషన్ లో విశాఖ, నాగర్ సోల్, సర్కార్ ఎక్స్ ప్రెస్ లకు హాల్ట్ కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ చొరవ వల్ల రైతులకు పరిహారం చెల్లింపు జరగడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. పెండింగులో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. పత్రిక విలేకరుల సమావేశంలో భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జాతీయ రహదారుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవరాయుడు పాల్గొన్నారు.

# లక్షలాదిగా మొక్కలు నాటేందుకు భారీ ప్రణాళిక

## ఐదున పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముహూర్తం

## ఏలూరు భీమవరం కలెక్టర్ల కృషి

**ఏలూరు, భీమవరం... ప్రభాతవార్త :** జూన్, 5వ తేదీన పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 4. 25 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పర్యావరణ దినోత్సవం రోజున మొక్కలు నాటే కార్యక్రమంపై జిల్లా అటవీ శాఖాధికారి శుభం తో కలిసి ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, ఈఓపి ఆర్ డిఓలతో సోమవారం అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జూన్, 5వ తేదీన పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని, ఏలూరు జిల్లావ్యాప్తంగా 4. 25 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లాలో పచ్చదనం పెంచడమే లక్ష్యంగా నిర్దేశించామన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న పచ్చదనం 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. మండలాల వారీగా మొక్కల పంపిణీకి జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఉద్యాన శాఖ, అటవీ శాఖ, జలవనరుల శాఖ తదితర శాఖలు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ మండలంలోనూ 15 వేల మొక్కలు చొప్పున నాటాలన్నారు. ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్ ల ఆవరణాలలోను, రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటాలన్నారు. జిల్లాలోని నర్సరీలలో 22 లక్షలకు పైగా మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, ఆయా మండల అధికారులు తమ పరిధిలోని నర్సరీల నుండి 3వ తేదీ సాయంత్రం నాటికి మొక్కలను తమ మండలంలో సిద్ధం చేసుకోవడంతోపాటు, మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలు, ట్రీ గార్డ్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. . మొక్కల నాటే కార్యక్రమంలో ప్రజలను ప్రధాన భాగస్వాములుగా చేయాలన్నారు. మొక్కలను




నాటడంతోపాటు, వాటి పరిరక్షణకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**పశ్చిమ లో పచ్చదనానికి ప్రణాళిక**

జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు, ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్, క్లాత్ బ్యాగ్ లను వినియోగించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. సోమవారం పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జూన్ 5న "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటడంతో పాటు, ప్లాస్టిక్ నిషేధం అమలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఆచరించాలన్నారు. మొక్కలను నాటడం ఎంత ముఖ్యమో వాటి సంరక్షణ కూడా అంతే ముఖ్యం అన్నారు. జూన్ 5న మొక్కలు నాటడంతోపాటు, కాలువలు, డ్రైన్లలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ బాధ్యతలను వివిధ శాఖలకు కొంత ప్రదేశం మేర అప్పగించడానికి ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ప్లాస్టిక్ కాలుష్యం నుంచి మన పశ్చిమగోదావరి జిల్లాకు సంపూర్తిగా విముక్తి కలిగిద్దామని, ప్లాస్టిక్ బయో డిగ్రేడబుల్ కాదని, ప్రకృతిని నాశనం చేస్తుందన్నారు. పశువులు, పక్షులు, జలచరాలు, మన ఆరోగ్యానికి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లు హాని కలిగిస్తాయన్నారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకకుండా అవరోధం కలిగిస్తుందని, ప్లాస్టిక్ బ్యాగ్ లు ఉన్న చోట మొక్కలు మొలకెత్తవని అన్నారు. భూసారం దెబ్బతింటుందని, భవిష్యత్తు తరాల కోసం ఇవాళే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్.కె వెంకట రామ, రెడ్ క్రాస్ ఎంసీ మెంబర్ గోపిశెట్టి మురళీ కృష్ణారావు, పి.నాగబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు

## జూలై 31 తేదీకి ప్రారంభించేలా చర్యలు

**ఏలూరు ప్రభాతవార్త :** జిల్లా జిడిపిని పెంచేలా,ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు జూలై 31 తేదీకి ప్రారంభించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగు ఔత్సాహికులు, రైతులతో స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయ,అనుబంధ రంగాలలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్ల ఏర్పాటుచేయడం ద్వారా ఏలూరు జిల్లా జీడిపిని పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కోకో, మామిడి,ఆక్వా,తదితర ఉత్పత్తులకు సంబంధించి జిల్లాలో 100 ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించగా మొదటి విడతలో 70 ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు గుర్తించడం జరిగిందన్నారు.వ్యవసాయం 8, పశుసవర్ధ శాఖ 8, మత్స్య శాఖ 16, హార్టికల్చరు 12, డిఆర్డిఏ 26 మొత్తం 70 ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. జూన్ 04 తేదీ నాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించి సివిల్ చెక్ చెయ్యాలని అన్నారు. జూన్ 10 వ తేదీ నాటికి శాఖా పరంగా అందరిని సమావేశం జరిపి అప్లికేషన్లు, ప్రాజెక్టు రిపోర్టులు పూర్తి చెయ్యాలన్నారు. జూన్ 15 వ తేదీ నాటికి ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు పూర్తి చేయాలని అన్నారు.జూన్ 20 వ తేదీనాటికి ప్రాజెక్టు రిపోర్టులు పూర్తి స్థాయిలో ఋణాలు మంజూరు కొరకు ఆయా బ్యాంకులకు పంపించాలని, జూలై 05 వ తేదీ నాటికి బ్యాంకు మంజూరు కార్యక్రమాలు పూర్తి చెయ్యాలన్నారు.ఎట్టి పరిస్థితిలోనూ జూలై 31 వ తేదీనాటికి ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ప్రారంభోత్సవాలు జరగాలని, మిగిలిన 30 ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు గుర్తించి పనుల్లో పురోగతి ఉండాలన్నారు.






జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు చిన్నపాటి ఇబ్బందులను ముందుగానే గుర్తించి క్లియరు చేసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు ముందుకు వచ్చిన వారికి భూమిని కేటాయించి, అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు.వర్కు షాప్ లు నిర్వహించి కోకో పంట, తదితర పంటలకు నాణ్యత ప్రమాణాలు పెంచుటకు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను పూర్తిగా అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి యఫ్ పియస్ జోనల్ మేనేజరు కె.వి.జె.మారుతి, ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టరు యస్.రామ్మోహన్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు,లీడ్ బ్యాంకు మేనేజరు డి.నీలాద్రి, కోకో కన్సలేంటు నితిన్ చౌడియా,డిఆర్పి పి.హిమవాణి,రైతులు,ఫుడ్ ప్రాసెసింగు ఔత్సాహికులు, తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం పట్టణ సమస్యలు పరిష్కరించాలి

## పట్టణ టిడిపి అధ్యక్షులు కిషోర్ వినతి



**జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త:** పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ,జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి ,చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ల దృష్టికి జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో పట్టణ సమస్యలపై పలువురు వినతి పత్రాలు అందించారు. చింతలపూడి తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కొండ్రెడ్డి కిషోర్, టిడిపి సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు,బొబ్బర రాజ్ పాల్ కుమార్ జంగారెడ్డిగూడెం నుండి ఏలూరు ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా ధ్వంసమై, గోతులు పడి రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నామని వినతిపత్రం సమర్పించారు దీనిపై కలెక్టర్ వెట్రి మాట్లాడుతూ మూడు రోజుల్లో స్వయంగా ఈ రోడ్డు చూసి,తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాయిల సత్య నారాయణ,పాకనాటి అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన పరికరాలు లేవని,పూర్తిస్థాయిలో వైద్యులు సిబ్బందిని నియమించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోటగిరి ప్రమీల, నాయుడు శ్రీను, డి వెంకటలక్ష్మి,కంచర్ల గణేషు కోరారు. బాట గంగానమ్మ గుడి లేఅవుట్ కాలనీలో పలు సమస్యలను వివరించారు కాలనీనీ జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో కలిపేలాగా చర్యలు తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రంలోనూ ఒకటి ఏర్పాటు చేయాలని,నీరుకొండ రాము,గద్దె జశ్వంత్ ,శివ, ప్రదీప్ కోరారు. పట్టణంలోని 29 వార్డుల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పట్టణంలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి పట్టణాన్ని మరో నూతన సిటీగా అభివృద్ధి చేయాలని పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ కోరారు.

# చంద్రబాబు మానవత్వంతో పేదలకు వైద్య సాయం....

## - నియోజకవర్గంలో 78 మందికి సిఎంఆర్ఎఫ్ నిధులు రూ 27 లక్షలు అందజేసిన మంత్రి రామానాయుడు

**పాలకొల్లు ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేద వర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు ఆయన కార్యాలయంలోనియోజకవర్గం లో పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిగా 78 మందికి రూ 27 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడన్నారు. పేదలకు వైద్య సాయం అందించలేక మానవత్వాన్ని మరిచిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ 11 నెలల పాలనలో 50 వేల 235 మందికి సుమారు 349 కోట్లు వైద్య సాయం అందించారన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆసుపత్రుల యాజమాన్యాలకు వైద్య సేవలు కింద చెల్లించాల్సిన నిధులను సైతం ఎగ్గొట్టగా ప్రభుత్వమే చెల్లించిందన్నారు. గత పాలనలో మిగిలిన వనరులను దోచుకోవడానికి మళ్లీ అధికారంలోకి రావాలనే కోరిక తప్ప చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని జగన్ ను ప్రజలు ఎప్పటికీ క్షమించరని తెలిపారు. నియోజకవర్గంలో పేదలకు వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ సాయం కోసం ఒకసారి దరఖాస్తు చేసుకుంటే మంజూరు అయిన తర్వాత పిలిచి ఇస్తున్నామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు దరఖాస్తు చేసుకుంటే డ్రైన్ల, కాలువల వెంబడి



పడవేసేవారని ఆ పార్టీ నాయకుడు దరఖాస్తు చేసుకుంటేనే దిక్కు లేదన్నారు. ఒకే రోజు 78 మందికి 27 లక్షలు వైద్యసాయం అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి రామానాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామని వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి చిట్టిబాబు పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి పట్టణ టిడిపి కార్యదర్శి వల్లభ శ్రీనివాస్ పుట్టినోడు శ్రీనివాస్ ధనాన్ని ప్రకాష్ జగ్రత్ రాంబాబు మల్లంపల్లి బాబు వట్టం గణేశ్వరరావు బిరుదుకోట సోమశేఖర్ మండాది అవినాష్ బిజెపి నాయకులు ఉన్నమట్ల కపర్తి కొల్లి కొండ కుమార్ జనసేన నాయకులు బోనం నరసయ్య తులా రామలింగేశ్వరరావు సేదగం సూరి బిట్టా లక్ష్మీనారాయణ పెనిశెట్టి శ్రీనివాసరావు కొమ్ముల దినేష్ కోడి విజయభాస్కరరావు పాముల రజిని గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు భాను నాని మామిడి శెట్టి పెద్దిరాజు పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "పి జి ఆర్ ఎస్ " అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

## కలెక్టర్ నాగరాణి

**భీమవరం జూన్ 2 ప్రభాతవార్త :** పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజల వద్ద నుండి స్వీకరించిన అర్జీలు వాటి పరిష్కారం కొరకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి సమస్య త్వరగా పరిష్కరించేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు కృషి చేయాలని అన్నారు. పదేపదే అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అర్జీదారుల నుండి 137దరఖాస్తులు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పి జి



ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, ఇది శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


# ఇళ్లస్థలాల హామీ నెరవేర్చాలని తణుకులో ధర్నా




**తణుకు, జూన్ 2 (ప్రభాత వార్త):** పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం తణుకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఇళ్ల స్థలాల కోసం, టిడ్కో ఇళ్లు అర్హులకు అందించాలని తహసీల్దార్ అశోక్ వర్మకు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా బొద్దాని నాగరాజు మాట్లాడుతూ పేదలు సొంతగృహాలు లేక అద్దె ఇళ్ళకు నెలకు రూ. 5 నుంచి రూ. 6 వేల వరకు అద్దెలు చెల్లించలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామన్న అన్ని సంక్షేమ పథకాలు కంటే ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న హామీ ముఖ్యమైందన్నారు. పేదలు అద్దె ఇళ్ళల్లో కాకుండా సొంత ఇళ్ళలో వుండే పరిస్థితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి.దత్తాత్రేయప్రసాద్, పుట్టా అమ్మిరాజు, బొద్దాని మురళీకృష్ణ, బండి సత్యనారాయణ, పులపర్తి సత్యనారాయణ, బొద్దాని కృష్ణకిషోర్, కొంబత్తుల రవికుమార్, బొద్దాని రాజు, పెనుమర్తి రాజు, పతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి ఎండిఓగా భార్గవి

**ఆగిరిపల్లి జూన్ 2 ప్రభాతవార్త:** ఆగిరిపల్లి ఎండిఓ గా బి భార్గవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



# విద్యుత్ ఘాతుకానికి రెండు పాడి గేదెలు మృతి

**చాట్రాయి, జూన్ 2, ప్రభాతవార్త :** విద్యుత్ ఘాతుకానికి రెండు పాడి గేదలు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన చాట్రాయి లో సోమవారం జరిగింది. వివరాల ప్రకారం చాట్రాయి గ్రామానికి చెందిన నర్సింగి చిన్న పుల్లయ్య కు చెందిన పాడి గేదెలు మేత కోసం పొలాలకు వెళ్ళగా ట్రాన్స్ఫార్మర్ వద్ద వైరు తెగిపడిన ఉండటం పాడి గేదెలకు విద్యుత్ షాక్ తగిలింది. దీనితో సుమారు లక్ష యాభై వేల రూపాయలు ఖరీదు చేసే పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు.



# ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి,

**పెనుమంట్ర, జూన్-02, ప్రభాతవార్త:** మండలంలోని సత్యవరం గ్రామం చిన్నంపేట వద్ద గతంలో సామూహిక మరుగుదొడ్లు ఉన్న స్థలాన్ని ఆక్రమణల నుండి కాపాడి తమకు అప్పగించాలని చిన్నంపేట గ్రామస్తులు తాసిల్దార్ వై రవికుమార్ కు, గ్రామ సర్పంచ్ వై. యస్. వాసు కు మరియు గ్రామ కార్యదర్శి కె. వాణి చంద్ లకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో ఈ మరుగుదొడ్లను తాము ఉపయోగించుకునే వారమని, ప్రభుత్వం అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ మరుగుదొడ్లను తొలగించిందని అన్నారు. తొలగించిన ఖాళీగా ఉన్న స్థలాన్ని గ్రామస్తులంతా సమావేశాలకు ఉపయోగించుకుంటున్నామన్నారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు ఈ స్థలాన్ని ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేపట్టినందుకు పనులు ప్రారంభిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని



కోరారు. స్థలాన్ని గ్రామస్తులకు అప్పగిస్తే గ్రామస్తులు కలిసి కూర్చొనే అందుకు ఉపయోగపడుతుందని, అంతేకాకుండా ప్రజాప్రతినిధులు నిధు లు మంజూరు చేస్తే ఏదైనా శాశ్వత నిర్మాణం చేసుకుంటామని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో డి. ప్రసాద్, కె. సురేష్, సి.హెచ్ వెంకన్న, ఎమ్. వెంకటేశ్వరరావు, వీరవల్లి మారేషు, మంగం నాగరాజు మరియు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# అధ్యక్షుడిగా ఆదినారాయణ

## నరసాపురం పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఎన్నిక ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్

**ప్రభాతవార్త నరసాపురం :** నరసాపురం పట్టణం లయన్స్ కమ్యూనిటీ హాలులో పశ్చిమగోదావరి జిల్లా పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సాపురం పెయింటర్స్, ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం జరిగింది. పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్స్ సంక్షేమ సంఘ అధ్యక్షుడుగా పిండి ఆదినారాయణ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా సంఘం ప్రధాన కార్యదర్శిగా మలిపెద్ది చంద్రశేఖర్, కోశాధికారిగా వర్తణం సత్యనారాయణ, గౌరవ సలహాదారులుగా డి.సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా పలువురు సభ్యులు ఎన్నికయ్యారు. నర్సాపురం పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్ వెల్ఫేర్ సంఘ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన పిండి ఆదినారాయణతో పాటు కార్యవర్గాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు పరిమి రామకృష్ణ ( భీమవరం), బాబు రాజేంద్రప్రసాద్ (తణుకు), తాళ్ల బాలసుబ్రహ్మణ్యం (బాలు ), కోరుకొండ సుబ్బారావు, నీలం రవి, భద్రం (పాలకొల్లు), సిరిపురపు వేణు, ఒల్లు వెంకటరమణ, ఆచంట మహేష్, చిగురుపాటి మాణిక్యాలరావు, అలిబిల్లి రాజేష్ (భీమవరం) తదితరులు పూలదండలు వేసి పుష్పగుచ్ఛాలతో అభినందించారు.



# సూపర్ 6 పథకాలు అమలు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్



వేలేరుపాడు, జూన్ 2, (ప్రభాత వార్త): ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ 6 పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తాహశీల్దార్ డి వి సత్యనారాయణకు వినతిపత్రం ఇచ్చారు.రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా సోమవారం అన్నిచోట్ల ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. వెంటనే సూపర్ 6 పథకాలతో పాటు ఇతర హామీలను కూడా అమలు చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి ప్యాకేజీలు అందించి పునరావాసం కల్పించాలన్నారు. అనేక ఏళ్లుగా నిర్వాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీతో అందించాలన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో మరిన్ని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిశ రాము, రావవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్ నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలం,


## సిపిఐ కార్యదర్శి కొన్నే



కుక్కునూరు, జూన్-02, ప్రభాతవార్త: ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య ఆరోపించారు. సోమవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో లేనిపోని హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా సూపర్ సిక్స్ పథకాల అమలు పై కూటమి ప్రభుత్వానికి ఊసేలేదని ఘాటుగా విమర్శించారు. గత ఏడాది దీపావళి పండుగ రోజున ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ పథకం క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదని కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు సబ్సిడీ నోచుకోక తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. కాగా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాల అమలు రేపు మాపు అంటూ కూటమి ప్రభుత్వం కాలం వెళ్లబుచ్చుతుందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా ఉపాధి హామీ పని దినాల పెండింగ్ బకాయిలను సత్వరమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అలాగే రాబోయే వర్షా కాలం దృష్ట్యా సంభవించే గోదావరి వరద ముంపుపై అధికారులు సమీక్ష నిర్వహించి, వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాల తరలింపుకు చర్యలు చేపట్టాలని కొన్నె కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కుక్కునూరు ఎమ్మార్వో రమేష్ బాబుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వరకా. శ్యామల,వరసా. పాపారావు,దేవయ్య పాల్గొన్నారు.

# నెలమూరు విద్యార్థికి జేఈఈ లో ఉత్తమ ర్యాంకు

మండలంలోని నెలమూరు గ్రామానికి చెందిన పాతపాటి వెంకట వివేకవర్మ అనే విద్యార్థికి జేఈఈ అడ్వాన్స్ డ్ లో ప్రవేశ పరీక్షలో ఓపెన్ లో 1503 ర్యాంక్, కేటగిరిలో 132 ర్యాంక్ సాధించి పలువురి ప్రశంసలు పొందాడు. ఈ సందర్భంగా వివేకవర్మ తండ్రి శ్రీనివాసరాజు (వర్మ) ప్రభాతవార్తతో తన కుమారుడు సాధించిన విజయాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ వివేకవర్మ ఇంటర్మీడియట్ రాజమండ్రి తిరుమల కళాశాలలో చదివాడని, ఇంటర్ లో 976 మార్కులు ఎంపీసీ విభాగంలో సాధించాడని తెలిపారు. జేఈఈ అడ్వాన్స్ డ్ మెయిన్స్ లో కూడా 699 ర్యాంకు వచ్చిందని తెలిపారు. ఈ పరీక్షను దేశవ్యాప్తంగా 2,50,000 మంది విద్యార్థులు వ్రాసారని తెలిపారు. వీటిలో 17వేల సీట్లు ఉంటాయని తెలిపారు. వివేకవర్మ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా స్థిరపడేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా వివేకవర్మ తండ్రి శ్రీనివాసరాజు ఆక్వా కల్చర్ సాగు చేస్తుండగా, తల్లి కళ్యాణి గృహిణిగా ఉన్నారు. జేఈఈ అడ్వాన్స్ డ్ లో మంచి ర్యాంకు సాధించిన వివేకవర్మకు గ్రామ సర్పంచ్ కుచ్చర్లపాటి వెంకటపతి రాజు మంగతాయారు, ఎంపీటీసీ నాగరాజు వెంకట్రామ రాజు, లక్ష్మి, గొట్టుముక్కల భాస్కర వర్మ మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# నాటు సారా తయారీ కేంద్రాలపై ఉక్కు పాదం

కుక్కునూరు, జూన్-02, ప్రభాతవార్త: నాటుసారా తయారీ కేంద్రాలపై సోమవారం వేలేరు గ్రామంలో కుక్కునూరు సిఐ రమేష్ బాబు తన సిబ్బందితో దాడి చేశారు ఈ దాడుల్లో 1000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ నాటు సారా తయారు చేయడం, అమ్మడం, చట్టరీత్య నేరం అన్నారు. నాటు సారా అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# కాలినడకన ద్వారకాతిరుమల

## - బయలుదేరిన ఆరుగొలను పేట యువత

చాట్రాయి,జూన్ 2, ప్రభాతవార్త : చాట్రాయి మండలం ఆరుగొలను పేట గ్రామానికి చెందిన తెలుగు తమ్ముళ్లు ద్వారకా తిరుమల కాలినడకన సోమవారం బయలుదేరారు.ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామికి మొక్కులు తీర్చుకునేందుకు యువకులు కాలినడకన స్వామి వారి దర్శనం కు వెళ్లారు. ఆ వెంకటేశ్వర స్వామి దయ అరుగొలనుపేట గ్రామ ప్రజలు పై ఉంటుందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. స్వామి కరుణా కటాక్షాలు అందరి పై ఉంటాయని నమ్మకం ఉందని చెప్పారు.మొత్తం 20మంది యువకులు ఆరుగొలను పేట నుండి బయలుదేరగా ఇజ్జిగాని నాగబాబు నాయకత్వం వహించారు.



# వర్జీనియా పొగాకు కేజీకి రూ.450 గిట్టుబాటు ధర ఇవ్వాలి

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త వర్జీనియా పొగాకు కేజీకి రూ 450 గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు అనంతరం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్ముల సురేష్ మాట్లాడుతూ గత సంవత్సరం కేజీ పొగాకు రూ.407లు రాగా,ఈ ఏడాది రూ.230 నుండి రూ.250 మాత్రమే వేస్తున్నారని విమర్శించారు. పొగాకు పండించే ఏలూరు జిల్లాలో ఇద్దరు ఎంపీలు,ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్న పట్టించుకోకపోవడం లేదని ఆరోపించారు. అనంతరం ఆర్డిఓ రమణకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కె.వీ రమణ తగరం,బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



# వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయండి. : కారుమూరి .



అత్తిలి – జూన్ 2 ( ప్రభాత వార్త ): ఈ నెల 4 న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. అత్తిలి లో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమ పథకాలను రద్దు చేసి పేద ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించారన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం తమ పార్టీ కార్యకర్తలకే అమలు చేస్తున్నారని విమర్శించారు. రైతులకు భీమా పథకం అందక తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ఇంటింటికి రేషన్ పంపిణి ని నిలిపి వేయటం ద్వారా మహిళలు రోడ్డు పై నిలబడాల్సి వస్తోందన్నారు.బెల్ట్ షాప్ ల ద్వారా మద్యాన్ని పారిస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం సంబరాలు జరుపుకోవలనటం పట్ల కారు మూ రి అభ్యంతరం తెలిపారు. పథకాలు నిలిపివేసినందుకు సంబరాలు జరుపుకోవాలన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం వద్ద వెన్నుపోటు దినం పోస్టర్ ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. పైబోయిన సత్యనారాయణ , కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోండి.



అత్తిలి – జూన్2 ( ప్రభాత వార్త ): విద్యార్థులు ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పొందాలని రిటైర్డ్ టీచర్ కె. వెంకట్రావు అన్నారు. అత్తిలి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగం గా విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలపై శిక్షణ ఇచ్చారు .రిసోర్స్ పర్సన్ డి. ప్రసాద్ దేశ నాయకుల చరిత్రలను తెలిపారు. గ్రంథాలయాధికారి డి. కృష్ణారావు, విశ్రాంత గ్రంథ పాలకుడు గంధం శేష వేంద్రరావు, పి వెంకటేశ్వరరావు , ఎన్ దుర్గాప్రసాద్, పి. నిషిత, ఎన్ .హర్షిత తదితరులు పాల్గొన్నారు. .

# ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు ఐక్యత అవసరం.



అత్తిలి – జూన్ 2( ప్రభాత వార్త ):ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు కూలీలు ఐక్యం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు అన్నారు. ఉపాధి హామీ పర్యటనలో భాగంగా అత్తిలి మండలం సిన్నెర పురం గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ ఈ సమాజంలో సంపద సృష్టికర్తలు ఎవరు అని అడిగితే శ్రమ చేసే కూలీలని ఎవరైనా చెబుతార ని కానీ ఇటీవల ఢిల్లీలో జరిగిన పారిశ్రామికవేత్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టికర్తలు పారిశ్రామికవేత్తలని వారు మరింత అభివృద్ధి అయితేనే రాష్ట్రం బాగుంటుందని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.ఇలాంటి దుర్మార్గమైన విధానాలను తిప్పి కొట్టేందుకు కూలీలు ప్రతిఘటించాలని అందుకు ఉపాధి హామీ పరిరక్షణ కోసం వ్యవసాయ కార్మిక సంఘం చేసే ఉద్యమ పోరాటాలలో కూలీలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రాణి. తొత్తర మూడి రాంబాబు . యార్లగడ్డ కుమారి. ఉల్లంపర్తి హారిక. యార్లగడ్డ లైలావతి. సురేష్. కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సార్వాలో పట్టిమందులు వాడవద్దు.



అత్తిలి – జూన్ 2 ( ప్రభాత వార్త ): రైతులు సార్వా పంటకు అనవసరంగా పత్తి మందులు వాడొద్దని మార్టేరు వారి పరిశోధనా స్తానం శాస్త్ర వేత్త ఆనందకుమార్ కోరారు. అత్తిలి మండలం బల్లిపాడు మదన గోపాల కల్యాణమండపం లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సార్వా పంటకు అనువైన రకాలను, పరిశోధనా స్తానం లో గల విత్తనాలను ప్లాంట్ బ్లీడింగ్ శాస్త్రవేత్త వెంకటరమణారావు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్త దిబోరా, ఆయిల్ పామ్ శాస్త్రవేత్త మనోరమ , మండల వ్యవసాయాధికారి టికే రాజేష్ , మండల బీజేపీ అధ్యక్షుడు నాగబాబు, ఎంపిటిసి ప్రగఢ నాగేశ్వరరావు, అత్తిలి, పాలి, వరిగెడు , గుమ్మంపాడు , తిరుపతి పురం, బల్లిపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పామాయిల్,పొగాకు,కోకో రైతులను ఆదుకోవాలి

## జెట్టి గురునాధరావు పిలుపు

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: రాష్ట్రంలో గత ఆరు నెలల నుండి రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఆర్థిక దుర్భ పరిస్థితులు ఎదుర్కొంటున్న రని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు జెట్టి గురునాధరావు ఆవేదన వ్యక్తం చేశారు.

# మావుళ్లమ్మ కు వెండిపళ్లెం

శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి హైదరాబాద్ కి చెందిన దండు దుర్గా ప్రకాష్ రాజు శ్రీ శైలజా నాగ దుర్గా దంపతులు సోమవారం 504 గ్రాముల వెండి పళ్లెం శ సమర్పించారు.ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ వీరికి పూజలు ఆశీర్వచ%శీ% నిర్వహించినారు.ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి శేషవస్త్రం ప్రసాదం అందచేసారు.



# మాజీ మంత్రి కి కృతజ్ఞతలు

అత్తిలి – జూన్ 2 ( ప్రభాత వార్త ):వైసీపీ స్టేట్ వాణిజ్య విభాగం జోనల్ ప్రెసిడెంట్ నియమితమైన కంకటాల నాగ సత్యనారాయణ (అత్తిలి రోశయ్య ) రాష్ట్ర మాజీ మంత్రి,, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్. తణుకు నియోజకవర్గ సమన్వయకర్త కారుమూరి వెంకట నాగేశ్వరరావు ని.మర్యాద పూర్వకంగా కలిశారు. తనను వైసీపీ స్టేట్ వాణిజ్య విభాగం జోనల్ ప్రెసిడెంట్ నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# పంగిడిగూడెంలో ల్యాండ్ సీలింగ్ భూములు పేదలకు పంపిణీ చేయాలి

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మండలంలోని పంగిడిగూడెం ల్యాండ్ సీలింగ్ భూములు పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాకు మండల కార్యదర్శి అందుగుల ప్రభాకర్ రావు అధ్యక్షత వహించగ, సిపిఎం మండల కార్యదర్శి జీవ రత్నం మాట్లాడారు. అనంతరం తాసిల్దార్ స్లీవా జోజికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సూర్య కిరణ్ ,యాగంటి సీత,వనల సూర్యారావు,బాలరాజు,అశోక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీకి బిగ్ షాక్.....

## మంత్రి రామానాయుడు సమక్షంలో వైసిపి సర్పంచ్ తో పాటు పలువురు టిడిపిలో చేరిక.



**పాలకొల్లు ప్రభాతవార్త :** యలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామానికి చెందిన వైసిపి సర్పంచ్ తో పాటు పలువురు టిడిపిలో చేరారు. వీరంతా వైసీపీకి రాజీనామా చేసి పాలకొల్లులోని మంత్రి కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి రామానాయుడు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలతోపాటు పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి రామానాయుడు పనితీరుకు మెచ్చి టిడిపిలో చేరుతున్నట్లు సర్పంచ్ పొన్నమండ నాగరాజు, వార్డు సభ్యులు తిరుమని శ్రీనివాస్, బొజ్జ రమేష్ తదితరులు తెలిపారు. వైసీపీకి రాజీనామాలతో ఎలమంచిలి మండలంలో ఆ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మండల పార్టీ నాయకులు ఆరిమిల్లి చిన్ని, నాయకులు కడలి రామకృష్ణ, పురేళ్ళ మాణిక్యాలరావు, పార్టీ కార్యదర్శి పొనమండ నాగరాజు, పడాల శ్రీనివాస్, దీపాటి బాబురావు, లంకె ప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, కర్రె యేసు రత్నం, పొనమండ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో విజ్ఞాన శిబిరం

**నరసాపురం ప్రభాతవార్త :** వేసవిజ్ఞాన తరగతులు కు హాజరైన విద్యార్థుల చేత పుస్తక పఠనం, పత్రిక పఠనం చేయించడం, ప్రిన్స్ ప్రవీణ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంప్యూటర్ క్లాస్ మరియు మోటివేషనల్ క్లాస్.. త దనంతరం.. "స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్ర'' అంశం గురించి వ్యాస రచన పోటీ నిర్వహణ...శాస్త్రవేత్త సుబ్బారావు, జీవన్ కుమార్.. డాన్స్ క్లాస్ ఆత్మూరి రమ, విక్టర్... తదుపరి ఆంధ్ర సా రస్వత పరి పరిషత్ఆధ్వర్యంలో జరిగిన బాల బాలికల అంతర్జాల కథా సమ్మేళనం లో వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థులు నవ్య శ్రీ టెన్త్ క్లాస్, వివేకానంద ,యామిని పాల్గొన్నారు... వారికి కళాపోషకులు బాబు శ్రీ అల్లూరి కేంద్రం ...నగదు బహుమానం ప్రశంస పత్రాలు అందజేశారు... తెలుగు భాషలోని తీయం ధనాన్ని గొప్పతనాన్ని నేటి పిల్లలకు యువతరానికి అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు సుధీర్ మోహన్ తెలియజేశారు. రిసోర్స్ పర్సన్ జీవన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పాల్గొన్న 55 మంది విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్ , సూర్యం బాబు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాలన్నీ గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ఎల్ కుమారి ఆధ్వర్యంలో జరిగినవి.



# రేషన్ డిపోల ద్వారా మరో స్వాహా పర్వం ప్రారంభం

**-క్యూలో ఉన్న వృద్ధురాలు మృతి చెందడం బాధాకరం**

**-ఈనెల 4న వెన్నుపోటు దినం నిర్వహించాలని పిలుపు**


**-మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు**

తణుకు, జూన్ 2 (ప్రభాత వార్త): రేషన్ బియ్యం పంపిణీలో ఎండీయూ వాహనాల ద్వారా ప్రజలకు ఇంటి గడపలోకే సేవలందుతుంటే చంద్రబాబుకు కన్నుకుట్టి వాటిని తొలగింపచేసి మరల పాతరోజుల మాదిరిగా లబ్దిదారులను క్యూలో నిల్చోపెట్టి బియ్యం అందిస్తున్నారని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మండిపడ్డారు. తణుకు వైఎస్సార్సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు బాధపడుతుంటేనే చంద్రబాబుకు ఇష్టమని విమర్శించారు. అనంతపురంలో రేషన్ బియ్యం కోసం క్యూలో ఉన్న వృద్ధురాలు ఎండవేడికి తట్టుకోలేక అపస్మారక స్థితిలోకి వెళ్లి మృత్యువాత పడిన పాపం చంద్రబాబుదేనని అన్నారు. ఎండీయూ వాహనాలను తొలగించడం ద్వారా అక్రమ రేషన్ మాఫియా తిరిగి మొదలైందని, ప్రారంభించిన రోజూ విశాఖపట్నంలో 40 బస్తాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారని గుర్తించారు. ప్రజానీకం ఇంటి గుమ్మంలోకి వచ్చినప్పుడు బియ్యం తీసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఐదేళ్లు గడిపారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఆ సేవలను తొలగించారంటూ ఎద్దేవా చేశారు. రేషన్ డిపోలకు అనుసంధానంగా ఎండీయూ వాహనాల ద్వారా బియ్యం పంపిణీని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్లు, మద్యం దుకాణాల్లో గుమస్తాలు, ఎండీయూ వాహన ఆపరేటర్లు, అసిస్టెంట్లను తొలగించి వేలాది కుటుంబాలను రోడ్డున పడేయడమే కాకుండా కోటికిపైగా ప్రజానీకానికి అందాల్సిన సత్వర సేవలను నిలిపివేశారని మండిపడ్డారు. ఇప్పటికే రేషన్ దుకాణాల్లో ప్రజానీకం లైన్లో ఉండలేక ఇబ్బందులు పడుతున్నారని, ఉదయం నిల్చున్న వారికి సాయంత్రం వరకు సర్వర్ పనిచేయడంలేదంటూ బియ్యం ఇవ్వడంలేదని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో రేషన్ బియ్యం మూటలు ఒకవైపు, పిల్లలను ఒకవైపు ఎత్తుకుని గిరిజన మహిళలు ప్రయాణిస్తున్న తీరును సోషల్మీడియాలో నెటిజెన్లు ఏకిపారేస్తున్నారని అన్నారు. ఏడాది పాలనలో రైతాంగం కూడా రోడ్డుపైకి వచ్చి ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారని, ఇటువంటి రాక్షస పాలన ఎప్పుడైనా చూశామా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా రేషన్ బియ్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పడుతున్న కష్టాలను స్క్రీన్పై చూపించారు.



**4న వెన్నుపోటు దినం..**

ఏడాది కూటమి పాలనలో ప్రజల్ని ఏ విధంగా మోసం చేశారు, ఎన్ని అబద్ధాలు ఆడారనే విషయాన్ని ప్రజలకు తెలిపే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఈనెల 4న వెన్నుపోటు దినంగా నిరసనలు వ్యక్తంచేసి తహసిల్దార్లకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారని ఆ రోజు పార్టీ శ్రేణులంతా నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఏడాది పాలనకు సంక్రాంతి, దీపావళి సంబరాలు చేసుకోవాలని కూటమి నేతలు పిలుపునిచ్చారని కానీ కూటమి పాలన ప్రారంభించిన రోజు నుంచి ప్రజానీకానికి పండుగలు చేసుకునే అదష్టం కూడా లేకుండా పోయిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకడమే కష్టంగా మారిపోతే పండుగలు చేసుకోవాలని పిలుపునివ్వడం ఏంటని ప్రజలు సైతం నిలదీస్తున్నారని అన్నారు. రేషన్ అక్రమ బియ్యం ఊపందుకుందని, ధాన్యం తూసిన డబ్బులు ఇంకా పడలేదని రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే సాక్షాత్తూ పౌరసరఫాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అమరావతి పేరుతో కూటమి ప్రభుత్వం వేలాది కోట్లు దోపిడీకి దిగిందని అన్నారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగులకొట్టండి అని గతంలో మంత్రి నారా లోకేష్ అనేవారని, నేడు మీ ప్రభుత్వ హయాంలో బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను మీరు పగలకొడతారా ఆ సంగతేంటని నిలదీశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు వెలగల సాయిబాబారెడ్డి, నాయకులు జల్లూరి జగదీష్, మెహర్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.



## 'జనసేన'కు జన్మ.. నాకు పునర్జన్మ ఇచ్చిన నేల తెలంగాణ : పవన్‌కళ్యాణ్

**విజయవాడ,జూన్ 2,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్సలో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల...నాకు పునర్జన్మను ఇచ్చిన నేల...నాలో ఉద్యమ సూర్తిని నింపిన నేల...నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరధి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ. మూడునక్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు దశాబ్ధాల పోరాటాలకు ప్రతిరూపంగా విధ్యార్ధులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని 12వ వసంతం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో దూసుకు వెళ్ళాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నాను అని పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌కు లోకేష్ అభినందన



**విజయవాడ,జూన్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వ్యాప్తంగా చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు కోరుకున్న విధంగా చౌకధరల దుకాణాల ద్వారా పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. "ఎక్స్" వేదికగా లోకేష్ నాదెండ్లను ప్రశంసించారు. ఇది పురోగమన విధానమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పేదలకు సక్రమంగా నిత్యావసరాలు అందేలా చూడాలనే కూటమి ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వంలో తొలిరోజు సగటున 11 లక్షల మంది రేషన్ తీసుకోగా.. నిన్న ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా 18.87 లక్షల కుటుంబాలు రేషన్ అందుకున్నాయని తెలిపారు. ఎప్పుడు వస్తుందో తెలియని రేషన్ వాహనాల కంటే షాపుల వద్దకు వెళ్లడమే ప్రజలు సౌకర్యంగా భావిస్తున్నారనేందుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఇక పనులు మానుకుని రేషన్ వాహనాల కోసం పడిగాపులు కాయాల్సిన పనిలేదన్నారు. 15 రోజుల వరకు చౌకధరల దుకాణాల్లో రేషన్ పొందవచ్చని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ అందిస్తామన్నారు.

భవిష్యత్ లోనూ ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. పౌర సరఫరా విధానంలో నాదెండ్ల వ్యూహాత్మకంగా వ్యవహరిస్తు న్నారన్నారు.

## రికార్డుస్థాయిలో కోటిమంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ

### - మే నెల 31న 95వేలమంది శ్రీవారి దర్శనం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కొనసాగుతున్న వేసవిసెలవుల రద్దీ...వారాంతంతో గత శనివారం ఒక్కరోజే 95,080మంది భక్తులకు టిటిడి అధికారులు సంతృప్తికరంగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం కల్పించడం రికార్డుగా నమోదైంది. దాదాపు దశాబ్ధకాలం తరువాత ఈ రికార్డును అధిగమించడం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయం పర్యవేక్షణ, టిటిడి ఉద్యోగులు అవిశ్రాంత అహర్నిశలు సేవలందించడంతోనే సులభమైంది. గతరెండువారాలుగా గురువారం, శుక్రవారాల్లో కూడా అత్యధికంగా మేనెల 22వతేదీ 72,579మంది, 23న 74,374మంది, 25న 91,538మంది భక్తులు, 29న 71,721మంది, 30న 95,080మంది భక్తులకు దర్శనం కల్పించడంతో టిటిడి ఉద్యోగుల నిబద్ధత సేవలు నిదర్శనంగా మారాయి. గత ఏడాది 2024 మేనెలతో పోల్చితే ఈ ఏడాది మేనెలలో 55,759మంది అధికంగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. గత ఏడాది మేనెలలోనే 23,23,493మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా ఈ ఏడాది మేనెలలో 23,79, 252 మంది భక్తులు సాఫీగా ఇష్టదైవమ్ దర్శనం చేసుకున్నారు. ఆలయంలోపల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒలు ఎన్టీవి రామ్‌కుమార్, సురేంద్ర ,శ్రీవారిసేవకులు ప్రశాంతంగా భక్తులను మహాలఘులోనే మూడుక్షణాలు పాటు వెంకన్నను దర్శించుకునేలా చూశారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంతోబాటు ఇతరత్రా అన్నప్రసాద కౌంటర్లన్నీ కలిపి అన్నప్రసాదం వితరణలో కూడా ఈ ఏడాది మేనెల నూతన రికార్డు నమోదైంది. 2024మేనెలలో 71లక్షలమందికి అన్నప్రసాదాలు వితరణ జరిగితే, ఈ ఏడాది మేనెలలో 1.33కోట్ల మందికి అన్నప్రసాదం వితరణ చేయడం రికార్డుసృష్టించింది. ఈ స్థాయిలో అన్నప్రసాదాల వితరణ నమోదు కావడం తొలిసారి విశేషంగా టిటిడి వర్గాలు తెలిపాయి. ఆపదమొక్కులవాడు,అనాధరక్షకుడు తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పణ, కానుకలుగా హుండీకి సమర్పించిన ఆదాయం కూడా 106కోట్ల రూపాయలుపైగానే దాటింది. లడ్డూప్రసాదాల విక్రయాలు కూడా గత ఏడాదికంటే అధికంగానే కోటిపైగా లడ్డూలు అమ్మకాలు నమోదైంది. గత ఏడాది కాలంలో తిరుమలలో అన్నప్రసాదాల నాణ్యత, రుచి మెరుగుపడింది. అన్నప్రసాదం మెనూలో ఇప్పటికే అదనంగా మసాల వడను భక్తులకు వడ్డిస్తున్నారు.

-ఒకరోజు అన్నప్రసాద వితరణ రూ.44లక్షలు ఇదిలా ఉండగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళ రుచిగా వడ్డిస్తున్న అన్నప్రసాదాలు కూడా రోజురోజుకూ భక్తులను విశేషంగా సంతోష పరుస్తోంది. సాధారణరోజుల్లో లక్షమంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండగా, వారాంతం, రద్దీ రోజుల్లో 1.30లక్షలమంది వరకు భక్తులు స్వీకరిస్తున్నారు.

## గొడ్డలి పోటు దినం ఎప్పుడు చేస్తారో చెప్పండి :ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** గొడ్డలిపోటు దినం. సొంత చెల్లిని, తల్లిని గెంటేసిన దినం. అమ్మ మీద కేసు పెట్టిన దినం వంటివి ఎప్పుడు చేస్తారో ప్రజలకు వైకాంగ్రెస్‌పార్టీ నాయకులు చెప్పాలని ఎంఎల్‌సి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ డిమాండ్ చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీ నేతకు పిచ్చి ముదురుతుందన్నారు. ప్రజల విశ్వాసం మళ్ళీ పొందే అవకాశం ఆయనకు లేదన్నారు. అందుకు సంధి ప్రేలాపనలు చేస్తున్నారన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ నాయకుల దౌర్జన్యాలు, కుంభకోణాలు, విధ్వంసకర కార్యకలాపాలతో విసిగిపోయిన ప్రజలు ఆ నరకాసుర పాలన నుంచి విముక్తి కోసం ఓట్లు చేవేసి తీర్పు ఇచ్చిన రోజైన జూన్ 4ను వెన్నుపోటు దినంగా ప్రకటించమేంటని నిలదీశారు. వైకాపా హయాంలో జరిగిన కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి, జనహితంగా సాగుతున్న కూటమి పాలనను చూసి ఓర్చుకోలేక జగన్ ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా సరే...వైకాంగ్రెస్ పార్టీఅధినేత జగన్‌మోహనరెడ్డికి, ఆ పార్టీ నేతలకు బుద్ధి రావట్లేదని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం రాత్రి ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. మద్య నిషేధమనే బూటకపు హామీతో అధికారం లోకి వచ్చిన కల్తీ మద్యంతో 30 వేల మంది అక్క చెల్లెమ్మలకు పసుపుకుంకాలు దూరం చేసి వెను న్నపోటు పొడిచింది మీరు కాదా? సీపీఎస్ రద్దు చేస్తామనే హామీకి తూట్లు పొడిచి ఉద్యోగులకు వెన్నుపోటు పొడిచింది మీరు కాదా? అని జగన్‌ను గ్రీష్మ ప్రశ్నించారు.

## తప్పు చేసిన వారికి కులం, మతం ఏమిటి?

### హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,జూన్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. తెనాలిలో రౌడీ షీటర్లపై పోలీసులు ఓపెన్ ట్రీట్‌మెంట్‌పై హోంమంత్రి అనిత స్పందించారు. శాంతి భద్రతలను కంట్రోల్ చేయాల్సింది పోలీసులేనని తెలిపారు. తప్పు చేసిన వారికి కులం ఏంటి, మతం ఏంటని ప్రశ్నించారు. పోలీసులపై దాడి చేసే వారికి కూడా రాజకీయ రంగు పులమటం ఏంటని నిలదీశారు. గత జగన్ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే రెక్కలు విరిచి కొట్టారని హోంమంత్రి వంగలపూడి అనిత. మండిపడ్డారు విజయవాడలో నూతనంగా నిర్మించిన సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌ను హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. మోడల్ పోలీస్‌స్టేషన్‌గా సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌కు రికార్డు ఉందని ఉద్ఘాటించారు. ఇక్కడ కార్పొరేట్ ఆఫీస్‌కు వచ్చిన అనుభూతి కలిగిందని తెలిపారు. 320 గజాల స్థలంలో రూ. 2 కోట్లతో నిర్మాణం చేశామని అన్నారు. ఏపీలో జిమ్ ఉన్న తొలి పోలీస్‌స్టేషన్ ఇదేనని చెప్పారు. మహిళలు, పిల్లలకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణం చేశామని వెల్లడించారు. సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండువందల కెమెరాలు పెట్టామని తెలిపారు. రౌడీ షీటర్ల కదలికల పై దృష్టి పెట్టి వారి ఫేస్ రికగ్నైజ్ పెట్టామని వివరించారు. సీపీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్థులను అరెస్టు చేస్తున్నారని తెలిపారు.



సత్యనారాయణ పురం పోలీస్‌స్టేషన్ ప్రారంభం సందర్భంగా శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన హోంమంత్రి అనిత

## టిటిడి సేవలపై వైసిపి కుట్రచేస్తోంది

### - బోర్డు సభ్యులు భానుప్రకాశ్, నరేశ్

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడు... ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తులకు ఏడాది కాలంలో ఎన్నో మెరుగైన సౌకర్యాలు కల్పన జరిగిందని, స్వామివారి దర్శనంలో మార్పులుచేసి సామాన్యభక్తులు సంతోషంగా శ్రీవారిని దర్శించుకునే వెసలుబాటు కల్పించామని టిటిడి బోర్డుసభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, నరేశ్ తెలిపారు. అయితే కొందరు వైసిపి నాయకులు దురుద్దేశ్యంతో పనిగట్టుకుని ఆలయ వ్యవహారాలను నిర్వహించే టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే విదంగా వ్యవహరిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. మూడురోజుల క్రిందట కాకినాడకు చెందిన వైసిపి నేత అచ్చారావు ఆయన అనుచరులు కొందరు టిటిడికి వ్యతిరేకంగా, ఇఒ,ఛైర్మన్‌లపై వ్యతిరేకంగా నినాదలు చేసి వివాదం చేయడం బాధాకరమన్నారు. అన్ని రకాలుగా సామాన్యభక్తులకు సౌకర్యాలు మెరుగుపరచి, స్వామివారి దర్శనాలు సులభం చేయడం జరిగిందన్నారు. క్యూలైన్లలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అయితే వైసిపి నేతలు వారి అనుచరులు 2024 ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలు, వ్యతిరేకంగా టిటిడి ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారన్నారు. దీనివెనుక ఉన్న వైసిపి నేతలు, వారి అనుచరులు, టిటిడి ఉద్యోగులు ఉన్నా విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిజిపికి రాసిన లేఖను సోమవారం తిరుమల పోలీసులకు అందజేశారు. గతంలో టిటిడి గోశాలలో అవులు మరణించామని ఆరోపణలు చేసిన మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో వైసిపి నాయకులు ఒక వ్యక్తితో అన్యమతానికి సంబంధించిన ప్రార్థనలు చేయించి ఆ వీడియోను సామాజిక మాద్యమాల్లో ప్రసారం చేశారని భానుప్రకాశ్ ఆరోపించారు.

## తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ కొలికపోగు నిర్మలఎన్నిక

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ కొలికపోగు నిర్మల ఎన్నికయ్యారు. ఆమెకు ఎక్స్ అఫిషియో సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మద్దతు తెలపడంతో ఆయన ఓటు సహా మొత్తం 11 ఓట్లు లభించాయి. వైసీపీ తరఫున 9 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. గత నెల రోజులుగా తీవ్ర ఉత్కంఠ నెలకొన్న తిరువూరు నగర పంచాయతీ తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. గత నెల 19, 20 తేదీల్లో జరిగిన నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. వైసీపీ చైర్మన్ అభ్యర్థి మోదుగు ప్రసాద్‌కు 9 ఓట్లు వచ్చాయి. దీంతో చైర్మన్‌గా టీడీపీ అభ్యర్తి కొలికపోగు నిర్మల ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో మాధురి, అబ్సర్వర్ లక్ష్మీ నరసింహం ప్రకటించారు. రెండు సార్లు వాయిదా పడిన తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియను సోమవారం ఆర్డీవో మాధురి నిర్వహించారు. ఈ ఎన్నికలో తెలుగుదేశం బలపరిచిన తిరువూరు 1వ వార్డు కౌన్సిలర్ నిర్మల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 20 మంది సభ్యుల్లో 10 మంది టీడీపీకి మద్దతు తెలపగా.. ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఉన్న ఎమ్మెల్యే కూడా టీడీపీకి మద్దతు ఇచ్చారు. దీంతో నిర్మల ఎన్నిక అయ్యారు. అయితే ఈ ఛైర్‌పర్సన్ పదవిని వైసీపీ కైవసం చేసుకునేందుకు కుయుక్తులు పన్నినా.. కుదరలేదు. ఎన్నిక జరగకుండా విజయవాడ నుంచి వచ్చిన దేవినేని అవినాష్, స్థానిక వైసీపీ నేతలు అడ్డుకున్నారు.

## కొవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలి

### - ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీకృష్ణబాబు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలను అప్రమత్తం చేయాలని వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు అన్నారు. కొవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ స్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయని, జ్వరం వంటి రోగ లక్షణాలతో ప్రభుత్వ సర్వజనాసుపత్రులకు వస్తున్న వారికి నియమాల మేరకు కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. కొవిడ్ పరీక్షలు చేయడానికి అవసరమయ్యే విటిఎం(వైరల్ ట్రాన్స్‌మిషన్ మీడియా) కిట్లు, ఆర్ ఎన్ఎ ఎక్స్‌ట్రాక్షన్ కిట్లు మరియు ఆర్‌టిపిసిఆర్ కిట్ల లభ్యతపై కృష్ణబాబు వాకబు చేశారు. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తిపై వెలగపూడిలోని ఏపి సచివాలయంలో ఆయన సోమవారం సమీక్షించారు. పరిస్థితిని బట్టి కొవిడ్ పరీక్షలు పెంచే దిశగా రోజుకు వెయ్యి మందికి పరీక్షలు చేసేందుకు తగు చర్యల్ని చేపట్టాలని క్రృష్ణబాబు ఆదేశించారు. పాత జీజీహెచ్ లలో రోజుకు 100 చొప్పున, కొత్త జీజీహెచ్ లలో రోజుకు 50 చొప్పున పరీక్షలు చేసేందుకు అవసరమైన కిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ మేరకు నెల రోజులకు అవసరమయ్యే కిట్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ జీజీహెచ్ లలో ఉన్న విఆర్‌డియల్ పరీక్షా శాలలు, ఆక్సిజన్ ప్లాంట్లను అవసరాల మేరకు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యల్ని తీసుకోవాలని కృష్ణబాబు సూచించారు. ఈ సమావేశంలో వివిధ రకాల పరీక్షా కిట్లు, పిపిఇ (పర్సనల్ ప్రొటక్షన్ ఎక్విప్‌మెంట్), మందులు, వెంటిలేటర్లు మరియు ఎన్95 మాస్కుల లభ్యతను సమీక్షించారు. ప్రస్తుతం 2 లక్షలకు పైగా అందుబాటులో ఉన్న పిపిఇ కిట్లు, 60 వేలకు పైగా అందుబాటులో ఉన్న విటిఎం కిట్లను అవసరాల మేరకు వివిధ జీజీహెచ్ లకు అందజేయాలని ఆయన సూచించారు. వివిధ రాష్ట్రాల్లో కొవిడ్ వ్యాప్తి, రోజువారీ పరీక్షల తీరును నిశితంగా గమనించాలని, రాష్ట్రంలో గత పది రోజులుగా బయటపడ్డ కొవిడ్ వైనాన్ని విశ్లేషించాలన్నారు.

## ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూములిచ్చి సహకరించాలి : పి.డి.వికాస్ మర్మత్

### - రైతులకు సమాచారం ఇచ్చాకనే సర్వే .. ప్రభుత్వం మంచి పరిహారం ఇస్తుంది !

### - స్థానికులకు 75శాతం ఉద్యోగాలు.. మరిన్ని పరిశ్రమలు వస్తాయి !

**కుప్పం, జూన్ 2 ప్రభాతవార్త** కుప్పం ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణంకు రైతులు భూములు ఇచ్చి సహకరించాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో కడ పి.డి.ని ఎఐటియుసి జిల్లా నేత ఓబుల్‌రాజు, ఎయిర్‌పోర్టు భూముల రైతులు కలిశారు. ఈసందర్భంగా ఓబుల్ రాజు మాట్లాడుతూ చిన్న చిన్న కమతాలు కలిగిన రైతులు, వ్యవసాయ కూలీల భూములు తీసుకుంటే వారికి ఇబ్బందులు వస్తాయని పి.డి.కి తెలిపారు. 2013భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని పేర్కొన్నారు. కొంతమంది రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకనే అధికారులు సర్వే చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన పి.డి. మాట్లాడుతూ 2018యాక్ట్ ప్రకారం తాము భూములను సేకరించనున్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ప్రాంతంలో ఎకరా భూమి మార్కెట్ ధర 2.5-5లక్షల దాకా మాత్రమే ఉందన్నారు. అయితే సిఎం చంద్రబాబునాయుడు ఎకరాకు 16లక్షల వంతున పరిహారం ఇచ్చేందుకు ఆదేశించారన్నారు. రైతులు ముందుకు వచ్చి భూములు ఇస్తే మంచి పరిహారం ప్రభుత్వం తరపున అందుతుందన్నారు. భూసేకరణ చేస్తే పరిహారం తగ్గే అవకాశం లేకపోలేదన్నారు. రైతులు కూడా సహకరించాలని కోరారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం చేపడితే ఆ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు సైతం వస్తాయన్నారు. తద్వారా అక్కడే ఉన్న స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించేలా తాము చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మిస్తే ఆ ప్రాంతం కూడా బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులకు నోటీసులు ఇచ్చాకనే సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. అనంతరం ఎఐటియుసి జిల్లా నేత ఓబుల్‌రాజు పలువురు రైతులతో కలసి కడ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

కాగా కుప్పంలో సుమారు 1200 ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే. తొలివిడతలో దాదాపు 500 ఎకరాలు భూమిని సేకరించారు.

తొలివిడత 2019లోనే భూములిచ్చిన రైతులకు పరిహారం సైతం అప్పట్లోనే అందించారు. మరికొందరు రైతులకు మరో 18కోట్ల దాకా చెల్లించాల్సి ఉందని సమాచారం. ప్రస్తుతం మిగతా భూముల సేకరణకు అధికారులు చర్యలు చేపట్టారు.



ఎయిర్‌పోర్టు భూముల రైతులతో మాట్లాడుతున్న కడ పి.డి. వికాస్ మర్మత్


డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

ఓ.ఎ.నెం.278/2025

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (గణపవరం), ప్రాతినిధ్యం వహించువారు మేనేజర్ & అధీకృత సంతకందారు ... దరఖాస్తుదారు

మరియు

శ్రీ గంధం శ్రీనివాసులు, తండ్రి: వెంకరత్నం

టు,

1. శ్రీ గంధం శ్రీనివాసులు, తండ్రి: వెంకరత్నం, డి.నెం. 3-178, తాడేరు గ్రామం, భీమవరం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534201.
2. శ్రీమతి గంధం వెంకటరామానుజ, (హామీదారు), భర్త: శ్రీనివాసులు, డి.నెం. 3-178, తాడేరు గ్రామం, భీమవరం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534201. ... ప్రతివాదులు

పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.278/2025, తేది.27-06- 2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

రుణం రూ.33,97,061.40 పై వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయబడినది.

చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.27-06-2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 2 జూన్, 2025న ఇవ్వడమైనది)

సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు



EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : ELURU

e-TENDER NOTICE No. SE/O/ELR/COML/38/2025-26

e-tender is invited from the registered contractors for "Providing of 93 No. out Sourced Personnel i.e. 21No. Skilled Technical Assistants, 6 No. Skilled Drivers, 40 No. Skilled Data Entry Operators, 8 No. Semi Skilled Receipt & Despatch Assistants, 16 No. Un-Skilled Security/Watch & Ward and 2 No. Unskilled Attenders for the period of 21 Months i.e. from 01.07.2025 to 31.03.2027 on works contract basis at various places in Operation Circle, Eluru". For downloading detailed tender notice explore website www.apeasternpower.com / www.apeprocurement.gov.in or contact office of the Superintending Engineer, Operation, Eluru. Last date for Submission of tender in online on Dt: 17.06.2025.

Ph : 08812-233208, 9440816384 Advt-35 Sd/- Superintending Engineer



కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) శ్రీమతి ఘంటసాల సంపూర్ణ, భర్త : వెంకన్న బాబు, 1-78, మెయిన్ రోడ్, గుడివాకలంక, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. (ఋణగ్రహీత).
2) శ్రీ ఘంటసాల వెంకన్న బాబు, తండ్రి : శ్రీరామ మూర్తి, 1-78, మెయిన్ రోడ్, గుడివాకలంక, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. (సహ-ఋణగ్రహీత).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత శ్రీమతి ఘంటసాల సంపూర్ణ మరియు శ్రీ ఘంటసాల వెంకన్న బాబు, నివాసం సి1-78, మెయిన్ రోడ్, గుడివాకలంక, ఏలూరు జిల్లా, తనఖాదారు మరియు సహ-ఋణగ్రహీత (పైన తెలుపబడిన పేర్లు) వారిని బకాయి రూ.73,11,191.50 (అక్షరాల డెబ్బై మూడు లక్షల పదకొండు వేల నూట తొంభై ఒక్క రూపాయల యాభై పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 26.06.2024 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.17.12.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.26.05.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 81,36,367.50 (అక్షరాల ఎనభై ఒక్క లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల అరవై ఏడు రూపాయల యాభై పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారి నుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన ఆస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, గుడివాకలంక గ్రామం, ప్లాట్ నెం.22, ఆర్.ఎస్ నెం.359 నందు విస్తీర్ణం 169.40 చ॥గు॥లలోని డి నెం.1-78 తో ఉన్న నివాసయోగ్యమైన భూమితో పాటు భవనం. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీమతి ఘంటసాల సంపూర్ణ.

తేది: 26.05.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
శ్రీ పెనిశెట్టి చక్రధర్, తండ్రి : శివ శంకర్ రావు, డి నెం.28-89/1, యర్రా నారాయణ కాలనీ, చెరుకువాడ, పెనుగొండ, ఇరగవరం, పశ్చిమ గోదావరి-534320.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత శ్రీ పెనిశెట్టి చక్రధర్, తండ్రి : శివ శంకర్ రావు, డి నెం.28-89/1, యర్రా నారాయణ కాలనీ, చెరుకువాడ, పెనుగొండ, ఇరగవరం, పశ్చిమ గోదావరి-534320 మరియు తనఖాదారు వారిని బకాయి రూ.45,85,782.27/- (అక్షరాల నలభై ఐదు లక్షల ఎనభై ఐదు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 13.02.2023 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.05.05.2023 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.28.05.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 38,67,804.59/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల నాలుగు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన ఆస్తి వివరములు

ఐటమ్ నెం.1 : పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ఎస్ఆర్‌ఓ, పాలకొల్లు సబ్-డివిజన్, కవితం గ్రామ పంచాయితీ, కవితం గ్రామం యొక్క ఆర్.ఎస్. నెం.275 నందు విస్తీర్ణం 312 చ॥గ॥లు స్థలంలోని డి నెం.8-130 తో ఉన్న ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం. హద్దులు డీడ్ ప్రకారం.

ఐటమ్ నెం.2 : ఐటమ్ నెం.1 స్థలమునకు ఆనుకొని ఉన్న 63.66 చ॥గు॥లలోని దారి యొక్క ఉమ్మడి హక్కు. హద్దులు డీడ్ ప్రకారం.

ఐటమ్ నెం.3 : పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ఎస్ఆర్‌ఓ, పాలకొల్లు సబ్-డివిజన్, కవితం గ్రామ పంచాయితీ, కవితం గ్రామం యొక్క ఆర్.ఎస్. నెం.275 నందు విస్తీర్ణం 132 చ॥గ॥ స్థలంలోని డి. నెం.8-130 తో ఉన్న ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం. హద్దులు డీడ్ ప్రకారం.

టైటిల్ హోల్డర్: శ్రీ పెనిశెట్టి చక్రధర్, తండ్రి : శివ శంకర్ రావు

తేది: 28.05.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# వరదలతో మణిపూర్ అతలాకుతలం

## అసోంలోనూ బీభత్సం

### 34 మంది మృతి, సహాయ శిబిరాలకు వేలాది ప్రజానీకం



మణిపూర్‌లో వరద బీభత్స దృశ్యం

**ఇంఫాల్, జూన్ 2:** మణిపూర్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇప్పటివరకూ 19 వేల మందిపై ఈ వరదలు తీవ్ర ప్రభావం చూపించాయి. నదుల గట్లకు గండ్లు పడ్డాయి. మొత్తం 3365 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. 19,811 మంది వరదలకు దెబ్బతిన్నారు గడచిన నాలుగురోజులుగా మణిపూర్‌ను వరదలు, భారీ వర్షాలు ముంచెత్తుతున్న సంగతి తెలిసిందే. మొత్తం 31 సహాయ శిబిరాలు ప్రారంభించారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలో మరింత తీవ్రస్థాయిలో వరదలు, వర్షాల ప్రభావం ఉండటంతో అక్కడి లోతట్టు ప్రాంతాల ప్రజలను వారి ఇళ్ల ప్రాంతాలను ఖాళీచేయించారు. హీంగ్‌గాంగ్, వాంఖేయి, ఖురాయి అసెంబ్లీ నియోజకవర్గాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇంఫాల్ తూర్పుజిల్లా మరింతగా దెబ్బతిన్నది. మొత్తం 47 చోట్ల కొండచరియలు విరిగిపడి అపారనష్టం కలిగించాయి. ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఖురాయి, హీంగ్‌గాంగ్, చెకాన్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. అనేక ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిపోయింది. అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్యకేంద్రాలు, వివిధ వాణిజ్య కాంప్లెక్స్‌లలో కూడా వర్షపునీరు నిలిచింది. ఆకాశవాణి ఇంఫాల్ కాంప్లెక్స్, ప్రభుత్వ ఆధ్వర్యంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వంటివి వరద నీట మునిగిపోయాయి. చెకాన్ ప్రాంతంలో ఇంఫాల్ నది పొంగిపొర్లడంతో ఈ నష్టం సంభవించింది. నెహ్రూ మెడికల్‌సైన్సెస్‌లో చికిత్స పొందుతున్న అనేకమందిని ఇతర ఆసుపత్రులకు తరలించారు. స్థానిక క్లబ్బులు, వలంటీర్లు, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది రోగులను ఇతర ప్రాంతాలకు తరలించడంలో సాయం అందించారు. మహిళా ఆర్థోపెడిక్, సర్జరీ వార్డులు కింది భాగంలోనే ఉండటంతో వర్షపునీట మునిగి పోయాయి. గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లా వివిధ ప్రాంతాల్లో పర్యటించి వరద పరిస్థితిని అంచనా వేసారు. అసోం రైఫిల్స్ సిబ్బంది సుమారు 800 మందిని రక్షించి ఇతర ప్రాంతాలకు తరలించారు. ప్రధాన కార్యదర్శి పికెసింగ్ ఇతర సీనియర్ అధికారులు కాంగ్నూనాంగ్‌కోక్ తాంగ్, లైరెక్కెంగ్‌బామ్ లేకాయ్, సింగ్‌జమేయు వంటి తెనల ప్రాంతాలలో వర్షపునీరు వచ్చిచేరింది ఇరిల్ నది ఇంఫాల్ తూర్పు జిల్లాలో ప్రమాదస్థాయిని దాటింది. వరదల ప్రభావంతో గవర్నర్ వేసవి సెలవులను పొడిగించారు. తూర్పు,పశ్చిమ ఇంఫాల్‌జిల్లాల్లోను, సేనాపతి సబ్‌డివిజన్‌సేనాపతి జిల్లాల్లో తదుపరి ఉత్తర్వులు అందేంతవరకూ మూసి ఉంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సేనాపతి నది పూర్తిస్థాయిలో పొంగి ప్రవహించింది. లోక్‌సభ ఎంపిక అంగోంచా బిమల్ అకోయిజామ్ మాట్లాడుతూ గవర్నర్ వెంటనే ఈ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని అభ్యర్థించారు. ఈమేరకు గవర్నర్‌కు అకోయిజామ్ లేఖరాసారు. ఈశాన్యరాష్ట్రాల్లో వరదలకు ఇప్పటివరకూ 34మంది చనిపోయారు. అసోంలో అయితే మొత్తం 764 గ్రామాలు వరదనీట మునిగిపోయినట్లు తేలింది. హోంమంత్రి అమిత్‌షా అసోం సీఎం హిమంత్ బిశ్వ శర్మతో ఫోన్‌లో మాట్లాడారు.

## కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి

### మరో ఏడుగురికి తీవ్రగాయాలు



**కోల్‌కతా, జూన్ 2:** సిక్కింప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతోముగ్గురు వ్యక్తులు చనిపోగా మరో ఆరుగురు సెక్యూరిటీ సిబ్బంది ఆచూకీ గల్లంతయింది. సిక్కింలోని ఛాతెన్‌వద్ద సైనిక స్థావరంపై కొండచరియలు విరిగిపడటంతో ఈ ప్రమాదం సంభవించింది. ఆదివారం రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వర్షాలు కురుస్తుండటంతో పరిసరాల్లోని కొండలపైనుంచి చరియలు విరిగిపడ్డాయి. ఇప్పటివరకూ ముగ్గురి మృతదేహాలను రికవరీచేసారు. నలుగురు వ్యక్తులను స్వల్పగాయాలతో ఉండగా వెలికి తీసారని రక్షణ అధికారులు తెలిపారు. రక్షణ బృందాలు నిరంతరం అక్కడ పనిచేస్తున్నాయి. భారీ వర్షాలు కురుస్తున్నా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతంలో ప్రొక్లెయిన్లసాయంతో సహాయక చర్యలు చేపట్టారు. గడచిన కొద్దిరోజులుగా సిక్కింలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.కుంభవృష్టితో కొండ ప్రాంతాలన్నీ వరదనీట మునిగి పోయాయి. దీనితో ప్రజల దైనందిన జీవితాలకు సైతం తీవ్ర ఆటంకం ఏర్పడింది.

## వేటకొడవళ్లతో వెంటాడి వ్యక్తి హత్య

### ఆస్తి తగాదాలే కారణమన్న పోలీసులు



**కొప్పల్(కర్ణాటక), జూన్ 2:** ఆస్తి వివాదానికి సంబంధించి ఏడుగురు వ్యక్తులు ఒక వ్యక్తిపై వేటకొడవళ్లతో దాడిచేసి హత్యచేసారు. బాధితుడు కొప్పల్‌కు చెందిన చెన్నప్పనారినాల్ అని గుర్తించారు. దుండగులు వేటకొడవళ్లతో వెంటపడటంతో సమీపంలోని బేకరీలోకి పరుగులుతీసాడు. అయినా కూడా దుండగులు వెంటపడి బేకరీలోనే వేటకొడవళ్లతో దాడిచేసి హత్యచేసారు. బేకరీలో ఇద్దరు వ్యక్తులు ఆతడిపై దాడికి దిగినట్లు సిసిటివి ఫుటేజిలో కనిపించింది. ఒక వ్యక్తి పెద్ద కర్ర దుంగతో ఆతని తలపై కొట్టాడు. దీనితో కిందపడిన ఆతనిపై వేటకొడవళ్లతో దారుణంగా పొడిచి హత్యచేసారు. బాధితుడు సర్కిల్‌లో ఉన్న బేకరీలోకి పరుగులుతీస్తే ఆగంతకులు కూడా ఆతని వెంటనే పరుగులుతీసి మారణాయుధాలతో దాడికి దిగారు. కొన్ని సెకన్ల తర్వాత నారినాల్ బేకరీ బయటకు పరుగులుతీసాడు. గాయాలతో పరుగులుతీస్తున్నా నారినల్ వెంటపడి దండుగులు ఆతడిని అనేకసార్లు పొడిచారు. బాధితుడు చనిపోయాడని ధృవీకరించుకున్న తర్వాత నిందితులంతా ఆప్రాంతంనుంచి వెళ్లిపోయారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఏడుగురిని అరెస్టు చేసారు. వారంతా రవి, ప్రదీప్, ఇద్దరు మంజునాథ్‌లు, నాగరాజ్, గౌతమ్, ప్రమోద్‌లని పోలీసులు తెలిపారు. వీరిమధ్య పాత శతృత్వం కొనసాగుతున్నట్లు రానురాను పెరిగి హత్యకు దారితీసిందని చెపుతున్నారు. నేరస్థలాన్ని సీనియర్ అధికారులు సందర్శించారు. మరికొందరిని అరెస్టుచేయాల్సి రావడంతో గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. సమగ్ర దర్యాప్తు జరుగుతుందని, ఈ కేసులో మరికొందరిని అరెస్టు చేస్తామని సీనియర్ అధికారులు తెలిపారు.

## 12యేళ్ల తర్వాత పంజాబ్ డీఎస్పీకి బెయిల్



**చండీఘడ్, జూన్ 2:** అర్జున్ అవార్డు గ్రహీత, పంజాబ్ పోలీసు శాఖలో డీఎస్పీగా చేసిన జగదీశ్ బోలా 12 ఏళ్ల తర్వాత ఇవాళ పంజాబ్ లోని భటిండా సెంట్రల్ జైలు నుంచి రిలీజ్ అయ్యాడు. మే 21వ తేదీన పంజాబ్, హర్యానా హైకోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. సుమారు 700 కోట్ల విలువైన సింథటిక్ నార్కోటిక్స్ డ్రగ్ రాకెట్‌లో జగదీశ్ నిందితుడిగా ఉన్నాడు. బోలా రిలీజైన విషయాన్ని భటిండా సెంట్రల్ జైలు సూపరిటెండెంట్ మంజిత్ సింగ్ సిద్దూ ధృవీకరించారు. కఠినమైన షరతులపై హైకోర్టు బెయిల్ ఆదేశాలు జారీ చేసింది. 5 లక్షల పూచీకత్తుపై అతనికి బెయిల్ మంజూరీ చేశారు. పాస్‌పోర్టును అతను సరెండర్ చేశారు. కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టులో పాల్గొనాలని ఆదేశించారు. జైలు నుంచి రిలీజైన 15 రోజుల్లోనే అతన 100 మొక్కలను నాటాల్సి ఉంటుంది. 2013 నవంబర్‌లో జగదీశ్ బోలాను అరెస్టు చేశారు. అంతర్ రాష్ట్ర డ్రగ్ ట్రాఫికింగ్ నెట్వర్క్‌లో అతన్ని ప్రధాన వ్యక్తిగా గుర్తించారు. పంజాబ్ పోలీసు శాఖ, కేంద్ర ఏజెన్సీలు అతన్ని పట్టుకున్నాయి. సుమారు 700 కోట్ల ఖరీదైన సూడోఫిడ్రైన్ లాంటి సింథటిక్ డ్రగ్స్‌ను ఆ ముఠా నుంచి స్వాధీనం చేసుకున్నారు. 2019లో సీబీఐ కోర్టు అనికి 24 ఏళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. మనీల్యాండరింగ్ కేసులో అతనికి 2024లో మరో పదేళ్ల శిక్ష పడింది. ఒకప్పుడు భారతీయ రెజ్లింగ్‌లో బోలాను కింగ్ కాంగ్‌గా పిలిచేవారు. 1991 ఏషియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు.

## విరాట్ కోహ్లి పబ్‌పై కేసు నమోదు




**బెంగళూరు, జూన్ 2 :** టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి కి చెందిన ఓ పబ్‌పై కేసు నమోదైంది. బెంగళూరులోని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లికి చెందిన వన్ 8 కమ్యూన్‌లో స్మోకింగ్ జోన్ లేకపోవడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు కబ్బన్ పార్క్ పోలీసులు రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. కాగా, కోహ్లికి చెందిన ఈ పబ్‌పై కేసు నమోదు కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో పలు కారణాలతో అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి ఉండటంతో గతేడాది జులైలో కేసు బుక్ చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి భారీగా సౌండ్లు రావడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కబ్బన్ పార్క్ పోలీసులు నగరంలోని రెస్టారెంట్లు, బార్లు, పబ్బులపై స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్‌జీ రోడ్డులోని వన్ 8 కమ్యూన్, చర్చి స్ట్రీట్‌లోని ఎంపైర్ రెస్టారెంట్, బ్రిగేడ్ రోడ్డులోని పాంజియో బార్ అండ్ రెస్టారెంట్లు అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించారు. దీంతో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అర్ధరాత్రి దాటినా తెరిచి ఉంచడంతో ఆయా రెస్టారెంట్లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత గతేడాది డిసెంబర్‌లో కూడా ఈ పబ్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహా నగర పాలిక అధికారులు గుర్తించి నోటీసులు జారీ చేశారు.


## సింధుప్రావిన్స్ హిందూ ఆలయ భూములు కబ్జా



**కరాచీ, జూన్ 2:** పాకిస్థాన్‌లోని సింద్ ప్రావిన్సులో హిందువులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఆ ప్రావిన్సులోని హైదరాబాద్ సిటీలో ఉన్న చరిత్రాత్మక ఆలయానికి చెందిన ఆరు ఎకరాల భూమిని కబ్జా చేసిన నేపథ్యంలో నిరసన చేపట్టారు. ముసా ఖతియాన్ జిల్లాలో ఉన్న టాండో జామ్ పట్టణంలో ఈ ఆందోళన జరిగింది. కరాచీకి 180 కిలోమీటర్ల దూరంలో ఆ ప్రాంతం ఉన్నది. ముసా ఖతియాన్‌లో ఉన్న శివాలయాన్ని ఆక్రమించి, అక్కడ అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నట్లు హిందూ సంఘం నేత సీతల్ మేఘ్వార్ ఆరోపించారు. నిరసన ప్రదర్శలో మహిళలు, చిన్నారులు కూడా పాల్గొన్నారు. పాకిస్థాన్ దళిత్ ఇతెహద్ సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళన నిర్వహించారు. శ్మశానవాటిక వద్ద కూడా నిర్మాణం జరుగుతున్నట్లు హిందూ నేత రామ్ సుందర్ తెలిపారు. నిర్మాణాలు చేపడుతున్న సింధ్‌లోని శక్తివంతమైన ఖాష్‌ఖేలీ వర్గానికి చెందిన బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్ సిటీలో నిరసన చేపడుతామని ఓ హిందువు తెలిపారు.

## కొలరాడో మాల్‌లో దుండగుడి యాసిడ్ దాడి

**కొలరాడో, జూన్ 2:** అమెరికాపై ఉగ్రవాదులు మళ్లీ పంజా విసిరారు. కొలరాడోలోని ఓ మాల్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఇప్పటివరకు ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం సంభవించలేదని పోలీసులు వెల్లడించారు. ఇది ఉగ్రవాద చర్యగా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నిర్ధారించింది. దీన్ని ఉగ్రదాడిగా భావిస్తున్నామని ఎఫ్బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు చెప్పారు. ఎఫ్బీఐ ఏజెంట్లు రంగం లోకి దిగారని, స్థానిక పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ దర్యాప్తు మొదలు పెట్టారని వివరించారు. కొలరాడో బౌల్డర్ లో గల పెరల్ స్ట్రీట్ మాల్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ దేశ కాలమానం ప్రకారం. మధ్యాహ్నం 1:26 నిమిషాలకు ఈ దాడి సంభవించింది. పెరల్ స్ట్రీట్ మాల్ లో ఓ సెలబ్రేషన్ లో పాల్గొన్న పాలస్తీనియన్లపై ఓ వ్యక్తి మొలొటొవ్ కాక్‌టెయిల్ వంటి కెమికల్ ను చల్లాడు. దీన్ని ఫైర్ బాంబ్స్‌గా ఆ తరువాత పోలీసులు నిర్ధారించారు. రెండు పెద్ద బాటిళ్లతో అతను సంఘటన స్థలానికి చేరుకోవడం, హఠాత్తుగా అక్కడున్న వాళ్లపై దీన్ని చల్లడానికి సంబంధించిన వీడియోలు విడుదల అయ్యాయి. ఈ ఘటనలో పలువురికి కాలిన గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తిని ఇజ్రాయెల్ మద్దతు దారుడిగా భావిస్తోన్నారు.




## కెనడా జీ7 సమావేశానికి భారత్ డుమ్మా!



**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రత్యేక ఖలిస్తాన్ ఉద్యమానికి మద్దతుగా ఉన్న వారికి మద్దతిస్తున్న కెనడా భారత్ తో దౌత్యసంబంధాలను తెంచుకుంటూ పోతోంది. గతంలో ఖలిస్తాన్ ఉగ్రవాది హార్దీప్ సింగ్ నిజ్జార్ హత్య తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగాక్షీణిస్తూవస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలూ దౌత్యవేత్తల బహిష్కరణలు కూడా చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కెనడాలో ప్రభుత్వం మారినా భారత్ వైఖరి మాత్రం మారేలా కనిపించడం లేదు. ఈ నెల 15 నుంచి 17 వరకూ కెనడాలో జీ7 శిఖరాగ్ర సదస్సు జరగబోతోంది. దీనికి ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, బ్రిటన్, జపాన్, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు హాజరవుతున్నాయి. ఈ మేరకు కెనడా పంపిన ఆహ్వానాల్ని ఆయా దేశాలు అంగీకరించాయి. అయితే భారత్ కు మాత్రం కెనడా నుంచి జీ 7 సదస్సుకు రావాలని ఆహ్వానం అందలేదు. జీ7 సభ్య దేశమైన భారత్‌కు కెనడా ఆతిథ్యదేశం హోదాలో ఆహ్వానం పంపాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకూ ఆహ్వానం రాలేదు. దీంతో భారత్ కూడా ఈ సదస్సు విషయంలో కీలక నిర్ణయం దిశగా అడుగులేస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ కెనడాలో జరిగే జీ7 సదస్సుకు ఆహ్వానం అందినా వెళ్లకపోవచ్చని తెలుస్తోంది.

## సిసిలీలో మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం విస్ఫోటం



**అంకారా, జూన్ 2:** ఇటలీలోని సిసిలీలో మంచుతో కప్పబడిన 'మౌంట్ ఎట్నా' అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది. దీంతో అగ్నిపర్వతం నుంచి బూడిద పెద్ద ఎత్తున ఎగసిపడుతోంది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 10 గంటలకు ప్రారంభమైన విస్ఫోటనం అర్ధరాత్రి మూడుగంటల తర్వాత గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. అగ్నిపర్వతం ఒక్కసారిగా బద్దలవడంతో పర్యాటకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణ భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మరోవైపు అప్రమత్తమైన అధికారులు సమీప గ్రామ ప్రజలను, పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొన్ని గంటలుగా అగ్నిపర్వతం నుంచి బూడిద ఎగసిపడుతూనే ఉందని ఇలాగే కొనసాగితే మరిన్ని విస్ఫోటనాలు సంభవించే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఏడాదికి ఒకసారైనా ఈ అగ్నిపర్వతం విస్ఫోటనం చెందుతుందని అక్కడి అధికారులు చెబుతారు. ఎట్నా పర్వతం ఏటా సగటున 14 మిమీ (0.55 అంగుళాలు) చొప్పున మధ్యధరా సముద్రం వైపు కదులుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇక ఈ అగ్నిపర్వతం 2013లో యునెస్కో వారసత్వ జాబితాలో చోటుదక్కించుకోవడం విశేషం.

## ముస్లిం ఓట్లకోసమే ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకిస్తున్న మమత

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా!

**కోల్‌కతా, జూన్ 2:** ముస్లిం ఓటుబ్యాంకును సంతృప్తిపరచడానికే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాలను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో మతపరమైన అల్లర్లు రాష్ట్ర ప్రాయోజితమని, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అనేకమంది సీనియర్ నాయకులు వాటిలో పాల్గొన్నారని ఆరోపించారు. ఆ అల్లర్లను ఎదుర్కొనేందుకు సరిహద్దు భద్రత దళాన్ని పంపిస్తామంటే తృణమూల్ సర్కార్ అంగీకరించలేదని, వారు వచ్చి ఉంటే హిందువుల్ని కాపాడటం వీలయ్యేదని చెప్పారు. కోల్‌కతాలో బిజెపి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో



రాష్ట్ర ఆడబిడ్డలు ముఖ్య మంత్రికి, తృణమూల్ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పిస్తారు. బంగ్లాదేశ చొరబాటుదారుల కోసం సరిహద్దుల్ని మమత తెరిచి ఉంచారు. దేశభద్ర తతో ముడిపడిన తదుపరి ఎన్నికల్లో రాష్ట్ర సర్కార్‌ను కూకటివేళ్లతో పెలికించడానికి బిజెపి శ్రేణులు పాటుపడాలన్నారు.




## థగ్‌లైఫ్ విడుదల కోసం హైకోర్టులో 'కమల్' పిటిషన్

**బెంగళూరు, జూన్ 2:** కమల్‌హాసన్ తన సినిమా థగ్‌లైఫ్ విడుదలకోసం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన చిత్రం సజావుగా విడుదలయ్యేందుకు వీలుగా రక్షణ కల్పించాలని ఆయన పిటిషన్ దాఖలు చేసారు. కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఇటీవలే థగ్‌లైఫ్‌ను కర్ణాటకలో ప్రదర్శించేందుకు అనుమతించబోమని నిర్ణయించింది. కమల్‌హాసన్ కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పేంతవరకూ ఈనిర్ణయం అమలులో ఉంటుందని హెచ్చరించారు. నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు మొత్తం ఈ సినిమాను బాయ్‌కాట్‌చేయాలని అంచనా వేసారు. వాస్తవానికి ఈసినిమా ఈనెల 5వ తేదీ విడుదలచేయాల్సి ఉంది. ఛాంబర్ పటిష్టమైన నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రంలో ఈచిత్రం విడుదలచేసేందుకు అనుమతించడంలేదని వెల్లడించారు. ప్రముఖ చిత్ర నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిలిమ్స్ స్పందిస్తూ కర్ణాటకలో ఈ చిత్రం నిషేధించకుండా తగు ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే చిత్రప్రదర్శన ప్రాంతాల్లో రక్షణకల్పించాలని చిత్ర నిర్మాతలు, నటులు, థియేటర్ ఓనర్లు, ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేనివిధంగా రక్షణ కల్పించాలని కమల్‌హాసన్ కోరారు. 300 కోట్లతోనిర్మించిన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. మణిరత్నం దర్శకత్వం వహించిన ఈ చిత్రం కమల్‌హాసన్, త్రిష కృష్ణన్, సిలంబరసన్, ఎఆర్ రెహమాన్ సంగీత దర్శకత్వంలో వచ్చాయి. అయితే కర్ణాటక ఫిలింఛాంబర్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో చిత్రనిర్మాతలు హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌ను ఇంకా లిస్టింగ్ చేయాల్సి ఉంది.

## నాన్‌బెయిలబుల్ వారంట్‌పై జార్ఖండ్ హైకోర్టుకు రాహుల్



**రాంచి, జూన్ 2:** జార్ఖండ్‌లోని చాయిబాసా ఎంపి ఎమ్మెల్యే కోర్టు జారీచేసిన నాన్‌బెయిల్‌బుల్ వారంట్‌పై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జార్ఖండ్ హైకోర్టులో సవాల్ చేసారు. 2018 నాటి పరువునష్టం కేసుకు సంబంధించి దిగువకోర్టు రాహుల్‌కు సమన్లు జారీచేసినా పట్టించుకోకపోవడంతో చివరకు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. గతనెల 22వ తేదీనే చాయ్‌బాసా కోర్టు వారంట్ జారీచేసింది. ఈనెల 26వ తేదీ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశించింది. సిఆర్‌పిసి సెక్షన్ 205 ప్రకారం తన హాజరును మినహాయించాలని ఆయన తరపు న్యాయవాది పిటిషన్ దాఖలుచేసారు. అయితే ఆయన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీనితో రాహుల్‌గాంధీ జార్ఖండ్‌హైకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ తన హాజరును మినహాయించాలని అభ్యర్థించారు. ఇప్పటికే ఒకసారి ఆయన జార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. ప్రస్తుతం ఆపిటిషన్ పెండింగ్‌లో ఉంది. చాయ్‌బాసా కోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేయడం సహేతుకం కాదని ఆయన వాదిస్తున్నారు. బిజెపిపై ఆయన చేసినవ్యాఖ్యలు పరువునష్టానికి దారితీసాయి. బిజెపినేతలు హత్యలుచేసేవారని, అబద్దాలకోరులని చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఈకేసులో కీలకం అయ్యాయి. నిజానికి రాహుల్‌గాంధీమూడు పరువునష్టం కేసులు ఎదుర్కొంటున్నారు. ప్రధాని మోడీ, బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాపైచేసిన వ్యాఖ్యలకు మరొటి. రెండుకేసులు రాంచి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. మూడోకేసు చాయ్‌బాసా కోర్టు. రాంచిలో దాఖలయిన మొదటికేసుకు సంబంధించి సారే మోడీ చోర్‌హై అంటూ చేసిన వ్యాఖ్యలపైనే దాఖలయింది.

## డ్రోన్ దాడి అద్భుతం: జెలెన్‌స్కీ



**కీవ్, జూన్ 2:** రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి నిర్వహించిన డ్రోన్ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కొనియాడారు. ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ తమ సాయుధ దళాలు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించాయన్నారు. రష్యాకు చెందిన 40 విమానాలను ధ్వంసం చేసిన ఈ దాడికి స్పైడర్ వెబ్‌గా పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన వరుసగా పోస్టులు చేశారు. 'ఇప్పుడే మా స్పెషల్ ఫోర్స్ అధిపతి వాసిల్ మలియుక్ అద్భుతమైన ఆపరేషన్ గురించి వెల్లడించారు. ఇది పూర్తిగా శత్రు భూభాగంలో లక్ష్యాలపై జరిగింది. ఉక్రెయిన్‌పై దాడులకు వాడుతున్న ఆయుధాలను ఎంపిక చేసి మళ్లీ ధ్వంసం చేశాం. రష్యాకు ఇది చాలా తీవ్రమైన నష్టం. ఆ దేశానికి ఇలా జరగాల్సిందే' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు చెందిన సెక్యూరిటీ సర్వీసెస్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు జరగనున్న వేళ ఈ దాడులు చోటు చేసుకోవడం గమనార్హం. దాడుల కోసం ఉక్రెయిన్ డ్రోన్లను కంటెయినర్లలో రష్యాలోకి తరలించింది. అందుకే రష్యా భూభాగంలో 4,400 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకొని వెళ్లి మరీ దాడులు చేయగలిగింది. మధ్యాహ్న సమయం లో ఇర్కుట్స్క్ ప్రాంతంలోని పలు వైమానిక స్థావరాలపై దాడులు చేయడంతో 41 యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. దీంతోపాటు ర్యాజన్, ముర్మన్స్క్ ప్రాంతాల్లోనూ ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులు చేసిందని రష్యన్ అధికారులు తెలిపారు.

## నోటీసులకు స్పందించని అమెరికా..రాయితీలకు కోత



**వాషింగ్టన్, జూన్ 2:** అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యుటిఓ)కు వెల్లడించింది. ముఖ్యంగా భారత్ స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. కాగా ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయంపై న్యూఢిల్లీతో ఎటువంటి చర్చలు నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. దీంతో దామాషా ప్రకారం అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను తొలగించాలని భారత్ భావిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమినియంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ దాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దీంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తోందని తప్పుబడుతూ భారత్ ప్రపంచవాణిజ్య సంస్థను ఆశ్రయించింది.

## శర్మిష్టను విడుదల చేయాలి: ఢిల్లీ బార్‌కౌన్సిల్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 2:**'ఆపరేషన్ సిందూర్'పై కించపరిచే వ్యాఖ్యలు చేశారని న్యాయవిద్యార్థిని శర్మిష్ట పనోలిని పోలీసులు అరెస్టుచేసిన విషయం తెలిసిందే. కాగా ఆమెను వెంటనే విడుదల చేయాలని ఢిల్లీ బార్‌కౌన్సిల్ డిమాండ్ చేసింది. బార్ కౌన్సిల్‌ఛైర్మన్ సూర్యప్రకాష్ ఖత్రి మాట్లాడుతూ శర్మిష్ట చేసిన పోస్టువల్ల కొందరికి బాధ కలిగినప్పటికీ వెంటనే దానిని డిలీట్ చేసి క్షమాపణలు చెప్పినప్పటికీ ఇటువంటి చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. బాలీవుడ్ ప్రముఖుల మౌనాన్ని ప్రశ్నిస్తూ మే 14న శర్మిష్ట సోషల్ మీడియా వేదికగా చేసిన వీడియో పోస్ట్ తీవ్ర వివాదాస్పదమైంది. దీంతో తన పోస్టులు, రీల్స్ తొలగించి ఆమె క్షమాపణలు కోరారు.

## రైల్వే స్టేషన్‌లో బాంబులు పెట్టామని బెదరింపు కాల్స్




**జమ్ము, జూన్ 2:** జమ్మురైల్వేస్టేషన్‌ను బాంబులతో పేల్చివేస్తామని బెదిరింపు కాల్ రావడంతో ఆప్రాంతంలో భద్రతా బలగాలు విస్తృత స్థాయి తనిఖీలుచేపట్టాయి. జమ్మ మెయిన్‌స్టేషన్‌లో బాంబును పెట్టామని ఆగంతకులు ఫోన్లు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. పోలీసులు, రైల్వే పోలీసులు వెనువెంటనే రంగంలోకి దిగి మొత్తం స్టేషన్‌లో తనిఖీలుచేసారు. ప్రస్తుతం ఫోన్‌చేసిన వ్యక్తి ఎవరై ఉంటారన్న అంశంపైనే సాంకేతిక అంశాలపరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ గాలింపు కొన్ని గంటలపాటు రైల్వేస్టేషన్‌లో ప్రతి విబాగాన్ని తనిఖీలుచేసారు. ఆదివారం రాత్రినుంచి సోమవారం వరకూ ఇదే తనిఖీలుకొనసాగాయి. పోలీస్ జాగిలాలు, మెటల్ డిటెక్టర్లు వంటివాటితో తనిఖీలు నిర్వహించారు. సీనియర్ అధికారులు, రైల్వే సీనియర్ అధికారులు సైతం ఆఘమేఘాలమీద స్టేషన్‌కువచ్చి తనిఖీలను పర్యవేక్షించారు.

# నేడే తుది పోరు



## పంజాబ్, బెంగళూరు మధ్య హై టెన్షన్ మ్యాచ్

## పొంచి ఉన్న వరుణుడి ముప్పు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025, సీజన్ 18 ఫైనల్ పోరుకు సిద్ధమైంది. నేడు పంజాబ్ కింగ్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు మధ్య హైటెన్షన్ మ్యాచ్ జరగనుంది. ఇందుకు గాను అహ్మదాబాద్‌లోని ఐకానిక్ నరేంద్ర మోడీ స్టేడియంలో రెండు జట్టు తలపడే చారిత్రాత్మక పోరుకు వేదిక సిద్ధమైంది. రెండు జట్లు ఇంకా ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను ఇప్పటి వరకూ గెలుచుకోకపోవడంతో, ఈ సీజన్‌లో టోర్నమెంట్ కొత్త ఛాంపియన్‌ను పట్టాభిషేకం చేయనుంది. ఈసారి అయినా 'కప్ నమ్దే సాలా' అనాలని బెంగుళూరు ఎదురు చూస్తుంటే, ఒక్కసారైనా కప్ కొట్టాలని పంజాబ్ కూడా అంతే పట్టుదలతో ఉంది. అయితే ఈ ఫైనల్ మ్యాచ్‌కు వరుణిడి ముప్పు పొంచి ఉంది. ఈ కీలక మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఉందని అహ్మదాబాద్ వాతావరణ శాఖ చెబుతోంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, అహ్మదాబాద్‌లో జూన్ 3 సాయంత్రం నుంచి రాత్రి వరకు వాతావరణం మేఘావృతంగా ఉండి, వర్షం పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ సమయంలో గంటకు 10-15 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, దీని వల్ల మ్యాచ్ ఆలస్యం కావచ్చని లేదా ఓవర్లు తగ్గించే అవకాశం హెచ్చరించింది.

ఒకవేళ భారీ వర్షం పడితే ఓవర్లు కుదించకుండా మరుసటి రోజు ఈ నెల 4న నిర్వహించన్నారు. ఒక వేళ రిజర్వ్ డే రోజు కూడా వర్షం వల్ల మ్యాచ్ జరగకపోయినట్లయితే లీగ్ స్టేజ్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు. ఇక ఈ ఫైనల్ మ్యాచ్‌లో బెంగుళూరు రాజత్ పాటిదార్ కెప్టెన్సీలో అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్‌కు చేరగా, పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో ఆశ్చర్యకరమైన బ్యాటింగ్, బౌలింగ్‌కాంబినేషన్తో ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. రాజత్ పాటిదార్ ఈ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్‌ను నడిపిస్తూ 15 మ్యాచ్‌ల్లో 450 పరుగులు సాధించి, జట్టును ఫైనల్స్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. ఇక శ్రేయస్ అయ్యర్ కింగ్స్ తరపున 13 మ్యాచ్‌ల్లో 380 పరుగులతో జట్టును సమర్థవంతంగా నడిపించాడు. ఈనేపథ్యంలో రెండువైపులాశక్తివంతమైన బ్యాటింగ్ లైనప్‌లు మరియు ఆటను మార్చేబౌలర్లతో పోరుకు సిద్ధమవుతున్నాయి.




## నార్వే చెస్ టోర్నీలో.. వరల్డ్ నంబర్ వన్‌పై

# గుకేష్ సంచలనం

## హోరా హోరీ పోరులో కార్ల్‌సన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్‌లో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ సంచలనం సృష్టించాడు. ప్రపంచ దిగ్గజం వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఖంగు తినిపించాడు. క్లాసికల్ చెస్ పోటీలో కార్ల్‌సన్‌ను ఓడించడం గుకేశ్‌కు ఇదే మొదటిసారి. అలాగే ఈ గెలుపుతో తొలిరౌండ్లో ఓటమికి గుకేశ్ ప్రతీకారం తీర్చుకున్నట్లు అయింది. సోమవారం జరిగిన ఈ టోర్నీ ఆరో రౌండ్‌లో కార్ట్‌సన్‌ను గుకేష్ ఓడించాడు. చివరి వరకూ హోరా హోరీగా సాగిన ఈ గేమ్‌లో ఎట్టకేలకు గుకేష్ పైచేయి సాధించాడు. ఈ గేమ్‌లో మధ్య వరకూ కార్ల్‌సన్ ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఎండ్‌గేమ్ సమయానికి 34 ఏళ్ల కార్ల్‌సన్ చేసిన ఒక చిన్న తప్పిదాన్ని గుకేష్ అవకాశంగా తీసుకుని ఉపయోగించుకున్నాడు. ఆరో రౌండ్‌లో తెల్లపావులతో బరిలోకి దిగిన గుకేశ్ తీవ్ర ఒత్తిడిలోనూ అద్భుతంగా ఆడాడు. కార్ల్‌సన్ చేసిన చిన్న తప్పును చక్కగా వినియోగించుకుని పూర్తిగా గేమ్‌పై పట్టు సాధించాడు. సొంత వేదికగపై మాగ్నస్‌ను బోల్తా కొట్టించాడు. కార్ల్‌సన్ మ్యాచ్ ఆద్యంతం పైచేయి సాధించినప్పటికీ, ఒత్తిడిని చిత్తుచేస్తూ గుకేశ్ చివరలో ప్రత్యర్థికి చెక్‌మేట్ పెట్టాడు. ఇక గుకేష్ చేతిలో ఓటమిని ప్రపంచ దిగ్గజం కార్ల్‌సెన్ తట్టుకోలేకపోయాడు. ఒక దశలో తీవ్ర అసహనానికి గురైన మాగ్నస్ ఓ మై గాడ్ అంటూ పిడికిలితో ఒక్కసారిగా చెస్ బోర్డు టేబుల్‌పై బలంగా పంచ్ చేశాడు. అనంతరం గుకేష్‌కు రెండు సార్లు సారీ చెప్పి వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయాడు. ఇక వరల్డ్ నెంబర్ వన్ ఆటగాడిని ఓడించిన గుకేష్ కాసేపు షాక్‌లో ఉండిపోయాడు. కాగా ఈ గెలపుతో మూడు విలువైన పాయింట్లు సొంతం చేసుకున్నాడు. తద్వారా ఈ టోర్నీ పాయింట్ల పట్టికలో గుకేష్ రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ప్రస్తుతం అతని స్కోరు 8.5 పాయింట్లు కాగా, రెండో స్థానంలో ఉన్న అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాకు కేవలం ఒక పాయింట్ తక్కువగానే ఉన్నాడు.

## భారత్ మహిళా హాకీ జట్టు ఓటమి

**న్యూఢిల్లీ:** ఫోర్ నేషన్స్ టోర్నమెంట్‌లో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు ఆతిథ్య అర్జెంటీనా చేతిలో 2-4 తేడాతో పరాజయం చెందింది. కనికా సివాచ్ ఈ మ్యాచ్‌లో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించింది. 11వ నిముషం, 45వ నిముషంలో భారత్ తరపున రెండు సార్లు గోల్స్ చేసింది. ఆట వేగంగా ప్రారంభమైన మొదటి క్వార్టర్‌లోనే 4 గోల్స్ నమోదయ్యాయి. సోల్ గిగ్నెట్ గుణజు 5వ నిముషంలో గోల్ చేసి స్కోరింగ్‌ను ప్రారంభించడంతో అర్జెంటీనా అద్భుతమైన ఆరంభాన్ని పొందింది. కొన్ని నిముషాల తర్వాత సోల్ ఓల్లాలా డి లాబ్రా 7వ నిముషంలో ఒక గోల్ చేసి ఆధిక్యాన్ని రెట్టింపు చేసి ఆతిథ్య జట్టును పూర్తిగా నియంత్రణలోకి తీసుకొచ్చింది. 11వ నిముషంలో కనికా ద్వారా భారతదేశం ఒక గోల్‌ను వెనక్కి తీసుకుంది. అయితే అర్జెంటీనా త్వరిత గతిన స్పందించి మిలాగ్రోస్ డెల్ వల్లే అలస్త్రా 13వ నిముషంలో 2 గోల్స్ పరిపుష్టిని పునరుద్ధరించింది. దీంతో ప్రశాంతంగా ముగిసిన రెండవ క్వార్టర్ తర్వాత అరెజంటీనా 37వ నిముషంలో మాక్సిమా డు పోర్టల్ ద్వారా 4వ గోల్ చేసింది. 45వ నిముషంలో కనికా తన రెండవ గోల్ చేసి భారత్‌కు ఆశను కల్పించింది. కానీ అర్జెంటీనా చివరి క్వార్టర్‌ను విజయవంతంగా పూర్తి చేసి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో

# అల్కరాజ్ విజయం



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్-2025లో కార్లోస్ అల్కరాజ్ బెన్ షెల్టన్‌ను ఓడించి చివరి ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడానికి ప్రస్తుత ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ అమెరికాకు చెందిన 13వ సీడ్ బెన్‌షోల్టన్‌తో జరిగిన పోరులో విజయం సాధించాడు. పారిస్‌లో సోమవారం జరిగిన మ్యాచ్‌లో కోర్ట్ ఫిలిప్ చాట్రియర్‌పై అల్కరాజ్ మూడు గంటలకు పైగా అద్భుతమైన సర్వ్‌లు, పవర్‌హిట్టింగ్‌లు కురిపించాడు. వీటితో పాటు, డ్రాప్‌షాట్‌ల తర్వాత అల్కరాజ్ 7-6 (10/8), 6-3, 4-6, 6-4తో విజయం సాధించాడు. నాలుగుసార్లు గ్రాండ్ స్లామ్ విజేత అయిన ఈ ఆటగాడు తొలి సెట్‌ను గట్టిగా కైవసం చేసుకున్నాడు, కానీ ఒకే ఒక్క బ్రేక్ పాయింట్ మాత్రమే లభించింది, సుదీర్ఘమైన టైబ్రేక్ ముగింపులో ఇద్దరు ఆటగాళ్లకు ఓపెనర్‌ను కైవసం చేసుకునే అవకాశాలు లభించాయి. రెండో సెట్‌లో అల్కరాజ్ చివరికి పెద్ద ఆటగాడైన షెల్టన్‌పై విరామం తీసుకున్నప్పుడు, అతను రెండు సెట్ల ఆధిక్యంలోకి వెళ్లడానికి సరిపోయింది. కానీ మరోసారి అల్కరాజ్ వరుస సెట్ల విజయాన్ని చూడలేకపోయాడు. షెల్టన్ నాలుగు ఫ్రేమ్‌లలో ఎక్కువ ఓపెన్‌ను ఎడ్జ్ చేయడానికి రెండు సర్వ్ బ్రేక్‌లను అందించాడు. అయినప్పటికీ, 22 ఏళ్ల అతను నాల్గవ సెట్‌లో తిరిగి పుంజుకుని ఆధిక్యాన్ని సంపాదించాడు, తర్వాత సెంటర్ కోర్టులో సంధ్యా సమయం అస్తమించే వరకు ఆడి విజయాన్ని కైవసం చేసుకున్నాడు.

## థాయిలాండ్ ఓపెన్‌లో..

## బాక్సర్లు దీపక్, నమన్‌లకు స్వర్ణం



**న్యూఢిల్లీ:** థాయిలాండ్ ఓపెన్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారతదేశం తరపున పోటీ పడిన దీపక్, నమన్ తన్వర్ రెండు స్వర్ణాలు సాధించారు. దీంతో భారత్ ఖాతాలో మొత్తం 8 పతకాలు జమ అయ్యాయి. అంతర్జాతీయ దిగ్గజ ప్రత్యర్థులతో పోటీ పడుతున్నప్పటికీ భారత బాక్సర్లు అద్భుతమైన ప్రదర్శ నలు ఇచ్చారు. బ్యాంకాక్‌లో సోమవారం జరిగిన పురు షుల 75 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ దీపక్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దురఖిమోవ్ జావోఖిర్‌పై 5:0 తేడాతో విజయం సాధించి స్వర్ణం సాధించాడు. అలాగే 90 కిలోల ఫైనల్‌లో మరో భారత్ బాక్సర్ నమన్ తన్వర్ చైనాకు చెందిన హాన్ జుయెజెన్‌పై 4:1 తేడాతో విజయం సాధించాడు. ఇక మహిళల 80+ కిలోల ఫైనల్లో భారత్‌కు చెందిన బాక్సర్ కిరణ్ రజత పతకాన్ని సంపాదించింది. కజకిస్తాన్‌కు చెందిన యెల్దానా తలిపోవా చేతిలో 2:3 తేడాతో ఓడిన ఆమె రజతంతో సరిపెట్టుకుంది. ఇక దీపక్ అబ్దురఖిమోవ్‌పై అద్భుతమైన విజయంతో భారతదేశం యొక్క బంగారు పతకాల జాబితానుప్రారంభించాడు. అతను ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్నా ప్రారంభ రౌండ్ మధ్యలో బౌట్‌ను నియంత్రించడం ప్రారంభించి దూసుకుపోయాడు. అలాగే 90కిలోల ఫైనల్లో, తన్వర్ ప్రారంభంనుంచే హాన్‌పై దూకుడుగా ఆడటం మొదలు పెట్టి, మొదటి రెండు రౌండ్లలో ఆధిపత్యం చెలాయించడంతో భిన్నమైన విధానాన్ని అవలంబించాడు. తన్వర్ సురక్షితంగా ఆడటం ప్రారంభించినప్పటికీ, పట్టికలను తారుమారు చేయడానికి ప్రయత్నించ లేదు, మూడవ రౌండ్‌లో చైనీయులు అడ్డుకున్నాయి. అయితే పట్టు సాధించి స్వర్ణాన్ని సాధించాడు. అలాగే ఐదుగురు భారత మహిళా బాక్సర్లు కూడా కాంస్య పతకాలతో స్వదేశానికి తిరిగి రానున్నారు. తమన్నా (51 కిలోలు), ప్రియా (57 కిలోలు), సంజు (60 కిలోలు), సనేహ (70 కిలోలు) మరియు లాల్ఫక్మావి రాల్టే బలమైన ప్రదర్శనతో పోడియంపై నిలిచారు. ఇక సెమీఫైనల్ బౌట్‌లో గెలిచినప్పటికీ, ఉజ్బెకిస్తాన్‌కోచ్‌ను బాధపెట్టేలా వ్యవహరించిన భారతబాక్సర్ అన్షల్ గిల్‌ను అనర్హుడిగా ప్రకటించారు.

## వాణిజ్యం

## ఇప్పటికీ ప్రజల వద్దనే రూ.2వేల నోట్లు: ఆర్‌బిఐ



**ముంబై, జూన్ 2:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి పసంహరించుకుంటు న్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉండగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని ఆర్‌బిఐ ప్రకటనలో తెలిపింది. ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది. ఆర్‌బిఐ జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ.2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. రూ.6,181 కోట్ల విలువైన ఈ రూ.2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

## 353 బ్యాంకులపై ఆర్‌బిఐ పెనాల్టీ

**ముంబై, జూన్ 2:** నిబంధనలు ఉల్లంఘించిన బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. భారీ జరిమానాలు విధిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 353 బ్యాంకులు, ఇతర నియంత్రిత సంస్థలపై రూ.54.78కోట్ల పెనాల్టీ విధించినట్లు ఆర్‌బిఐ తాజాగా విడుదల చేసిన తన వార్షిక నివేదికలో తెలిపింది. సైబర్‌సెక్యూరిటీ, ఎక్స్‌పోజర్ నిబంధనలు, ఆదాయ గుర్తింపు, ఆస్తుల వర్గీ కరణ, కెవైసి మార్గదర్శకాలు, మోసాల వర్గీకరణ, రిపోర్టింగ్ విషయాల్లో నిబంధనలు పాటించనిబ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు, సహకార బ్యాంకులపై ఆర్‌బిఐ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకుంది. సెంట్రల్ డిపాజిటరీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఆన్ లార్జ్ క్రెడిట్స్‌కు డేటాను సమర్పించడం, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకుఇన్ఫర్మేషన్ తెలియచేయడం వంటి అంశాల్లోనూ అలసత్వం ప్రదర్శించాయి.

## భారత్‌లో తయారీకి టెస్లా విముఖం

**వాషింగ్టన్, జూన్ 2:** విద్యుత్తు వాహనాల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో కార్ల తయారీకి సుముఖంగా లేదని కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి వ్యాఖ్యానించారు. కానీ, దేశీయంగా షోరూమ్‌లు ఏర్పాటు చేసే ఆసక్తిగా ఉన్నట్లు వెల్లడించారు. భారత్‌లో విద్యుత్తు కార్ల తయారీని ప్రోత్స హిస్తూ కేంద్ర తీసుకొచ్చిన పథకానికి అవసరమైన మార్గదర్శకాలను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలియజేస్తూ ఈవిషయాన్ని చెప్పారు. టెస్లా కేవలం షోరూమ్‌లు ఏర్పాటుకు మాత్రమే ఆసక్తిగా ఉంది. భారత్‌లో తయారీకి ఇష్టపడటంలేదు. తయారీ దిశగా ఆ సంస్థ నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆసక్తి వెల్లడికాలేదు. భారత్ విద్యుత్తు కార్ల తయారీ ప్రోత్సా హక స్కీమ్‌లోని భాగస్వాముల సమావేశంలో టెస్లా ప్రతినిధులు తొలి రౌండ్‌కు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత జరిగి రెండు, మూడో రౌండ్ చర్చల్లో ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొనలేదు అని కుమారస్వామి పేర్కొన్నారు. వాస్తవానికి గతేడాది ఏప్రిల్ లో మస్క్ భారత్‌లో పర్యటించాల్సి ఉండగా, కంపెనీ పనులతో ఆయన పర్యటన రద్దైంది. దీనిలో భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుపై అమెరికా అధ్యక్షుడు తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రపంచంలోని ప్రతి దేశం మమ్మల్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. సుంకాలతో మా నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. దీంతో ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయిం చడం అసాధ్యంగా మారు తోంది. ఇక భారత ప్రధాని మోడీతో భేటీని నాడు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. విద్యుత్ కార్లపై అధిక సుంకాల విష యాన్ని మోడీతో ప్రస్తావించినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోసం ఇరుదేశాలు కలిసి పనిచేసేలా నిర్ణ యించినట్లు వెల్లడించారు. ఇక ఐఫోన్ల తయారీ సంస్థ ఆపిల్ కూడా భారత్‌లో కార్యకలా పాలు విస్తరించడానికి ట్రంప్ ఇష్టపడలేదు. భారత్‌లోతయారైన ఫోన్లు అమెరికా విక్రయిం చాలంటే 25శాతం అదనపు సుంకం చెల్లించాల్సిందే అని ఆపిల్‌కు తేల్చి చెప్పారు.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూన్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు అస్థిరతల మధ్య కదలాడి స్వల్ప నష్టాలతో ముగిసాయి. ఉదయం భారీ నష్టాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొంత కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 77.26 పాయింట్లు నష్టపోయి 81,373 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 34.10 పాయింట్లు నష్టపోయి 24,716.60 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు ప్రధానంగా లాభాలను ఆర్జించగా, హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాలను చవిచూశాయి. ప్రభుత్వ బ్యాంకులు, రియాల్టీ రంగాల సూచీలు లాభపడగా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటి, మెటల్ సూచీలు మాత్రం 0.5శాతం క్షీణించాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.